ఉంటుందని చెప్పారు. దానికి సమాధానం ఎప్పటికప్పుడు ప్రశ్నోత్తరాల సమయాలలో అయితే నేమి, budget సందర్భంలో నేమి చెప్పడం జరిగింది. మొత్తం ఉన్నదంతా యివ్వాళ పంచివేసుకొని ఈ సమస్యను తీర్చివేసుకోవడం అనడం మాత్రం అంత ఉచితం కాదు. ఇప్పుడు మనం Emergency లో ఉన్నాము. Borders లో పని చేస్తున్న సైనికులు వాపసు వచ్చిన తరువాత వారి కుటుంబాలకు కొంత భూమి యివ్వవలసి ఉంటుందనే దృష్టితోనే ఈ ban పెట్టడం జరిగింది. మన సైనికులకు యివ్వకూడదనే వారు ఈ సభలో ఎవరూ లేరు, కొద్ది ఓపికతో ప్రవర్తిస్తే ఈ సమస్య పూర్తి అవుతుంది. ఇదివరకు చాల భాగం మనం పంపిణీ చేసినాము. మిగతా భూమి కూడ తరువాత పంపిణీ చేయ వచ్చు. Ban పెట్టినందువల్ల production దెబ్బ తింటుందని కాదు, ఇప్పుడు ఎవరైతే శివాయి జమాదారులు ఉన్నారో, ఎవరి హక్కులో, స్వాధీనంలో ఉండి అనుభవిస్తున్నారో వారిని evict చేయకూడదని, Ban పెట్టినప్పుడు issue చేయబడిన G. O. లోనే స్పష్టపరచబడింది. ఇప్పుడున్నవారు ఎవరూ చేదఖలు చేయబడడం లేదు. వాళ్ళ స్వాధీనంలోనే ఉన్నాయి. కాని శివాయి జమా దారులుగా వాళ్ళనమోదు అవుతున్నారు. బేదఖలీలు మాత్రం జరగడంలేదు. ఈ సమస్యను మనం యింకా క్షుణ్ణంగా పరిశీలించాలి. Demobilized Soldiers వచ్చిన తరువాత, వారు ఏ గ్రామంలో ఉన్నారో ఆ గ్రామంలోనే కావాలని స్వాభావికంగా కోరడం జరుగుతుంది. ఆ గ్రామంలో కావాలని అనుకున్నప్పుడు యిప్పుడే ఆ గ్రామంలో ఉన్నదంతా పంపిణీ చేస్తే వారువాపసు వచ్చిన తరువాత యివ్వడానికి వీలుకాదు. ఎక్కడనో గుట్టల్లో కొండల్లో వేరే జిల్లాలలో యిచ్చి నట్లయితే అది న్యాయం కాదు. అది వారికి ఉపయోగంగా కూడ ఉండదు. అదే ఈ ban పెట్టడానికి ముఖ్యమైన కారణం. ఇప్పుడు ఉన్న పేద వాళ్ళను తీసివేసి ఇంకెవరికో పంపిణీ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని ఎప్పటికప్పుడు చెప్పడం జరిగింది. ఈ సమస్య చాలవరకు పరిష్కారం అయింది. అన్ని రాష్ట్రాలలో కంటె ఈ రాష్ట్రంలోనే హెచ్చుగా పంపిణీ జరిగింది. అన్ని రాష్ట్రాలలో rules ఈ విధంగా ఏర్పాటు చేయాలి, Rules యిట్లా పెట్టినట్లయితే బాగా ఉంటుందని ఢిల్లీలో సమావేశంలో చర్చకు వచ్చింది. అశోక్ మెహతాగారు మిగతా సభ్యు లందరు ఈ విధంగా rules ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ భూములపై కూడ అప్పులు యివ్వాలని వగైరా suggestions చేసినారో అవి యిది వరకే మా rules లో యిమిడి ఉన్నాయని మన ప్రతినిధి అప్పుడే ఆ కమీషన్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. వారు అప్పుడు ఈ rules ను పరిశీలన చేసిన తరువాత మేము చెప్పిన వివరాలన్నీ ఈ rules లో యిదివరకే నమోదు చేయబడ్డాయి కనుక ఆంధ్రప్రదేశ్ లో ఉండే rules అన్నీ model rules గా తీసుకోవాలని అక్కడనే

ప్రత్యేకంగా పేద వాళ్ళను తొలగించి పెద్ద వాళ్ళందరికి యిస్తున్నారు. Leases అన్నీ పెద్ద వాళ్ళ చేతిలో నే ఉన్నాయని గుంటూరు జిల్లాలో....

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య: నేనుకూడ ఒక instance యిస్తున్నాను. సత్తెనపల్లి తాలుకా క్రోసూరులో 1942 నుంచి ఒక హరిజనుని occupation లో ఉన్నది. అది political sufferer తీసుకున్నాడు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మీ speech కూడ verbatim నా దగ్గర ఉన్నది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : అంత detailed గా పోతారు అనుకోలేదు. అందుకని mention చేయలేదు. ఇప్పుడు చెప్పుతున్నాను సత్తెనపల్లి తాలుకా క్రోసూరులో హరిజనుని దగ్గరనుంచి Political Sfferer తీసుకున్నాడు. పేర్లు యివ్వమంటే రెండు పేర్లు యిస్తాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : జిల్లా కలెక్టరుకు అది కూడ వ్రాయటం జరుగుతుంది. దీర్ఘంగా లోతుకు పోతున్నారో లేదో నని అనుమానం పడవలసిన అవసరం లేదు. Specific instance యిచ్చినప్పుడు తప్పకుండా ప్రభుత్వం చర్య గైకొంటుంది. కనుకనే ఆ Speeches అన్నీ నా దగ్గర ఉన్నాయి. ప్రతి జిల్లా కలెక్టరుకు వ్రాసి ఈ Individual cases లో ఏమేమి జరిగిందని తప్పకుండా విచారణ జరుగుతుంది. కేవలం యింతే కాదు. ఇంకా ఏమైనా చెప్పదలచుకున్నట్లయితే నాకు వ్రాసి పంపించండి. జిల్లా కలెక్టరుకు వ్రాసి పంపిస్తే పరిశీలన చేయించి,ఎక్కడైతే అన్యాయం జరిగిందో, దానిని అరికట్టడానికి, ఈ అన్యాయం చేసిన వాళ్ళు ఎవరో, దానికి బాధ్యులు ఎవరో వారిపైన చర్య తీసుకోడానికి ఈ ప్రభుత్వం ఎప్పటికీ ఉపేక్షించదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య : Political Sufferers కు బీదలు ఆక్రమించిన భూములను యిస్తున్న సందర్భంలో వాటిని రద్దు చేయడానికి మంత్రిగారు యోచన చేస్తారా అనేది ముఖ్యమైన point. జిల్లా కలెక్టర్సుకు వ్రాస్తామని చెప్పారు. వారికి వ్రాస్తే విచారణచేసి యిటువంటి అన్యాయాలు రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారని చెబితే బాగా ఉంటుందని అనుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: Records verify చేయాలి. అన్యాయం జరిగిందంటే రద్దు చేస్తారు. ఎవరి occupation లో లేని వన్నీ Political Sufferers కు ఇచ్చినారు అంటే అవి మాత్రం Political Sufferers కే

కాపీ పంపించడం జరుగుతుంది. కాని ఇప్పుడు ప్రత్యేకంగా పెట్టవలసిన అవసరం లేదు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, కళా వేంకటరావుగారు 1958 అసైన్ మెంటు రూల్సు ప్రకారం తెలంగాణాలో 30 లక్షల ఎకరాలు, ఆంధ్రలో 12 లక్షల ఎకరాలు వున్నాయని చెప్పారు. 61–62 రెవిన్యూ అడ్మినిస్ట్రేషను రిపోర్టు ప్రకారం పది లక్షల ఎకరాలు పంపిణీ అయినట్లు, 62–63 లో 10–20 వేల వరకు పంపకము అయినట్లు చెప్పారు. ఇప్పుడు 7 లక్షల ఎకరాలు పంపకానికి వున్నాయని అన్నారు. ఈ తేడా ఎందుకు వచ్చింది ? పంపకానికి యిప్పుడు ఎవైలబుల్‌గా వున్న లాండ్ ఎంత ?

శ్రీ. ఎస్. రామచంద్రారెడ్డి : పదున్నర లక్షల ఎకరాలు పంపిణీ చేయడానికి వున్నాయని చెప్పాను. 8 లక్షల ఎకరాలు 250 ఎకరాల కాంపాక్ట్ బ్లాక్స్ కో-ఆపరేటివ్ ఫార్మింగుకు రిజర్వు చేయవలసిందని ఉత్తరువులు వున్నాయి కనుక, దానిని అనుసరించి ఆ తేడా వస్తున్నది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, ఎమర్జన్సీ ఒకటి, డీమోబిలైజేషను మరొకటి. ఎమర్జన్సీ 4 5 సంవత్సరాలవరకు కంటిన్యూ కావచ్చు. డీమోబిలైజేషను రాకపోవచ్చును. డీమోబిలైజ్ అయ్యేవరకు పట్టాలు యివ్వము అంటే చాల దారుణం. ఈ రాష్ట్రంలో తెలంగాణలోను, ఆంధ్రలో ముఖ్యంగా జమీందారీ ఏరియాలలోను 20-30-50 ఏండ్లనుంచి సివాయిజమా కల్టివేషన్ చేస్తున్నవారు చాల మందివున్నారు. మొత్తమంతా మిలిటరీవారికి రిజర్వు చేస్తాము అంటే సరి కాదేమో, మరొకసారి మంత్రిగారు కాబినెట్‌లో ఆలోచించాలి. దేర్ విల్ బి ఎ వె అవుట్. బ్రిటిష్ వారి కాలంలో కూడ 4-5 గ్రామాలకు ఒక చోట మిలిటరీ పర్పసెన్‌కోసం రిజర్వు చేశారు. దానికి ఒక ప్రొసీజరు, రూల్సు వున్నవి. ఆ మాదిరిగా మిలిటరీ వారికి అక్టేబెట్టి మిగతాది డిస్ట్రిబ్యూట్ చేయడానికి వీలుం టుంది. డిన్ రిజర్వు చేయవలసిన ఫారెస్టులు కూడ చాల వున్నాయి. ఇంతకుముందే కమిటీ వేయవలసిందని చెప్పాము. ఎఫారెస్టేషన్, డిఫారెస్టేషన్ కావలసివుంటుంది. ఒక కమిటీవేసి ఫారెస్టు రిజర్వునుంచి తీసి పంచిపెట్టడానికి వీలున్నది. మంత్రిగారు దీనిని పరిశీలించాలి. పొలిటికల్ సఫరర్స్‌కోసం బాన్ చేసినప్పుడు డెవలప్‌మెంటు లేకుండాపోయినది. శివాయిజమా కల్టివేషను వున్నది, వారి అక్యుపేషనులో వున్నది అంటారు. కాని ఇంప్రూవ్ చేయడానికి వీలున్నదా ? ఇంప్రూవ్ చేయకుండా ప్రొడక్షను ఇంక్రీజు కాదు. పట్టాలు యిస్తేనే బావులు త్రవ్వుకోడానికి,

పంపిణీచేశాము. వున్నవారికే యివ్వాలనేది ప్రభుత్వం ఉద్దేశం కాదు. కొల్లేరు భూముల సమస్యకూడ వచ్చింది. అప్పుడుకూడ చెప్పాను. కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు, ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలు పెట్టి లీజెస్ యివ్వడం జరుగుతోంది. ఇప్పుడు 12 13 సొసైటీలు ఫంక్షను చేస్తున్నాయి. లంకల భూములుకూడ ఆల్ కాస్ట్స్ సొసైటీలకు, ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు హరిజనులు, గిరిజనులు సభ్యులుగావుండే సొసైటీలకు ప్రాధాన్యత యిచ్చి పేదవారికి భూమి యివ్వాలనే విధానాలు అమలులో వున్నాయి. ప్రాజెక్టు ఎఫెక్టెడ్ లాండ్స్ గురించి కొంతమంది సభ్యులు చెప్పారు. కృష్ణాబారేజ్ క్రింద శివాయిజమాదార్లు వున్నారు. ఎవరినికూడా బేదఖలు చేయలేదు. ఇవన్నీ ఆక్షన్ చేస్తే బాగుంటుంది. అకౌంటులోకి తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవసభ్యుల నుంచి రిప్రజెంటేషన్స్ వచ్చిన తరువాత మోడిఫై చేయడం కూడ జరిగింది. శివాయి జమాదార్లను బేదఖలు చేయవలసిన అవసరం లేదు. వారికి అసైన్ చేసి ఇన్‌స్టాల్‌మెంటు వందరూపాయలకు మించకుండా పది ఇన్‌స్టాల్‌మెంటు పెట్టి వసూలు చేస్తే బాగుంటుంది, కాంపిటీటివ్ వాల్యుకాకుండా, మార్కెట్ వాల్యు దృష్ట్యా చేస్తే బాగుంటుంది అని చెప్పాము. ఉన్నవారిని బేదఖలు చేయకుండా, పేదవారికి అవకాశం యివ్వాలి. సాగులోకి తెచ్చినవారికి సౌకర్యం కలుగజేయాలని వున్నది కనుక పేదవారిని బేదఖలు చేయడం జరగడం లేదని మనవిచేస్తున్నాను. చర్చలలో కాని రిప్రజెంటేషన్సులో కాని ఉన్న రూల్సుకు వ్యతిరేకంగా assignments జరగాలంటే సాధ్యం కాని పని వీటన్నింటిని mix up చేసి రిప్రెజెంటు చేయడం, సభముందు చెప్పడం జరుగుతూంటుంది. బంజరుభూములను cultivable lands ను, గైరానులను బంచెరాయిలను prohibited lands ను అన్నిటిని కలిపి బేదఖలు చేస్తున్నారని చెప్పడం న్యాయం కాదు. ఎక్కడ prohibited lands వున్నాయో ఎక్కడ revenue చేయబడ్డాయో ఎక్కడ communal purposes కోసం ఉపయోగపడే lands వున్నాయో అక్కడ బేదఖలు చేయవలసి వస్తుంది. ఉదాహరణకు తెలంగాణాలో 10% బంచెరాయి ప్రతి గ్రామంలో సమిష్టి అవసరాలకు ఉండాలని కేటాయించినప్పుడు దానిని ఆక్రమణ చేసి illegal గా స్వాధీనంలో పెట్టుకుంటే వారిని బేదఖలు చేయవలసి ఉంటుంది. దానికి దీనికి అన్నింటికి కలిపి బేదఖలు జరుగుతోందని చెప్పడం అంత బాగా ఉండదు. తెలంగాణాలో forest lands ఉన్నాయి. మయిసురు lands అంటారు. అట్లాంటి రిజర్వ్ ఫారెస్టులలో encroachments జరుగుతుంటాయి. ఇంతవరకు జరిగిన వ్యవహారాలున్నాయి. ఫారెస్టులాండ్సులో encroachments ఉండడం అనేది ప్రభుత్వ విధానానికి విరుద్ధం. ఇదివరకే ఫారెస్టులన్నీ కొట్టివేయబడుతున్నాయని అందువల్ల వర్షపాతం తగ్గిపోతోందని forest wealth increase

లో వున్నాయో వారి స్వాధీనంలోనే ఉంటాయి. మార్కెటు రేటు ప్రకారం రేట్సు fix చేస్తారు. పది సంవత్సరాలలోగా instalments ఏర్పాటు చేస్తారు. instalment రు. 100 లు కంటె హెచ్చు కూడదని instalments సంఖ్య హెచ్చుచేయడానికి ఇదివరకే ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ : Information శేబిలుమీద పెడతామన్నారు. వివరాలు ఒక్కొక్క సమావేశంలో ఒకరకంగా ఉంటున్నాయి. మంత్రిగారు మారినపుడల్లా ఒక్కొక్క information వస్తోంది. Up–to–date గా 20 లక్షల ఎకరాలను పంచామని information ఇక్కడ పెడుతున్నారు. తాలూకావారీగాను, జిల్లాలవారీగాను figures Table మీద పెడితే ఇంకా పట్టాలుఇవ్వవలసిన land ఎంత ఉన్నదో తెలుసుకోవచ్చును. గుంటూరు జిల్లాకు సంబంధించిన పెద్ద భూఖండాల విషయమై నోట్ చేసుకున్నామని చెబుతున్నారు. శాసనసభలో అనేక చర్చల సందర్భంలో చెప్పిన వివరాలున్నాయి. అప్పుడుకూడా ఇలాంటి సమాధానమే ఇచ్చారు. Time లోపల పంచడానికి అంగీకారమయితే తీర్మానం అంగీకరించడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఏవిషయంలోనైనా మీరు ప్రత్యేకంగా వ్రాసి ఇస్తే తప్పకుండా చర్యగైకొనబడుతుంది. 250 బ్లాక్సు ఇదివరకే రిజర్వ్ చేయబడ్డాయి. మిగతాది పంపిణీ చేయవలసింది 7,80,528 ఎకరాలు అని ఇదివరకే సమాచారం శేబిలుమీద పెట్టడం జరిగింది.

శ్రీ జి. సి. వెంకన్న : జవానులకు జిల్లాలవారీగా రిజర్వ్‌చేయడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. జవానులకే ప్రథమంగా అవకాశం ఇవ్వాలని మేమూ చెబుతున్నాము. పండిట్ నెహ్రూ చెప్పింది ఏమిటంటే —

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : Relevant గా ఏమైనా చెప్పండి !

శ్రీ జి. సి. వెంకన్న : పేదరికం పోవాలంటే పేదలకు భూమి అవసరం. జిల్లాలవారీగా భూమిని జవానులకు కేటాయించి తక్కిన భూమిని పేద రైతులకు ఇచ్చి అభివృద్ధికి అవకాశం కలిగిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Preference సైనికులకు ఇవ్వవలసిఉంటుంది. అనంతపురం తాలూకా వానికి గుత్తి తాలూకాలో ఇస్తే ఇబ్బందిగాఉంటుంది. ఇప్పుడు తేడఖలు జరగడం లేదు. తేదఖలు జరిగితే ఆ ప్రశ్నఉత్పన్నం అవుతుంది.

బాధితులకు ఇవ్వడం జరిగింది ఆ సంవత్సరం B form వ్రాయలేము. తరువాత 1951 లో ఈ జి. వో. సవరించుకున్నా మొత్తం disturbances అన్నింటికి ఆ జి. వో. కారణం. ఆవిషయం ప్రభుత్వ దృష్టిలో పెట్టుకొని మొత్తం విషయాలన్నీ ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : జి. వో. సవరించబడింది. గౌరవసభ్యులే చెబుతున్నారు సవరించినప్పటినుంచి సక్రమంగానే అమలుచేస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, Individual cases తీసుకోనము అంటున్నారు కాబట్టి individual cases గురించి కాదు. కొన్ని చోట్ల ఫారెస్టు భూములను రెవెన్యూ ఫారెస్టులని పిలవడం జరుగుతోంది. వాటిని చాలకాలముగా సాగుచేస్తున్నారు. ఎక్స్ జమీందారీ పరియాల్లో వున్న భూములకు ఫారెస్టు ఆక్టు పూర్తిగా అమలుజరగలేదు. వారందరికి పట్టాలిచ్చే విషయము ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : జమీందారీలు పోతున్నవి. ఫారెస్టు భూములు, కమ్యూనల్ భూములు వారికి: వీరికి పంపిణి చేసేశారు. అవిరంగులు తిరగవేస్తే అవి రాయితీలాండ్సు కావు. కమ్యూనల్ లాండ్సు అని వుంది. చట్టానికి విరుద్ధముగా చేసినపుడు వారికి హక్కు ఎట్లా సంక్రమిస్తుంది ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు : 1 ఎకరము 2 ఎకరాలు సాగుచేసుకొంటున్న agricultural labour చాలమంది వున్నారు. వాటిని సెటిల్ మెంటు ఆఫీసులో గుర్తించి వాటి విషయములో తీర్పు ఇవ్వలేదు. కాబట్టి వాటివిషయములో ఉదారముగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అమలులోవున్న చట్టము ప్రకారము సెటిల్ మెంటు ఆఫీసరు పోయి enquiry చేస్తారు. ఈ భూములకు రాయితీ కారక్టరు (character) వుందా లేదా అని పరిశీలన చేసినతరువాత పట్టాలు ఇవ్వబడుతాయి. ఎట్లాగూ పోతున్నాము అని జమీందారులు, ఎస్టేటుదారులు కొంత నజరానాలు తీసుకొని ఏ character కి చెందినప్పటికి వాటిని వదలించుకొన్నారు. అది చట్టానికి విరుద్ధము.

శ్రీ వి. హెచ్. నాగభూషణరావు : అధ్యక్షా, తెలంగాణాప్రాంతములో political sufferers కి ఎంతభూమి యిచ్చారో వివరాలు చెబుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : నాదగ్గర information వుంది కాని, ప్రస్తుతము ఇక్కడ లేదు. ప్రత్యేకప్రశ్నను పంపమనండి.

that the poor are granted pattas but they are denied of their right of cultivation in that particluar land by the big ryots. Therefore for such people legal aid should be granted. There is no other go except granting legal aid and restoring those lands to them through court only. Or else, they cannot go and cultivate their lands.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : వారినుంచి ప్రత్యక్షముగా obstruction ఏస్తుందనే కదా పట్టాలిచ్చిన భూములలోకి వెళ్లనివ్వకుండా obstruct చేస్తున్నారు. కనుక legal గా చర్య తీసుకోవలసివుంటుంది.

Mr. Deputy Speaker : Now I would like to know from Sri K. Satyanarayana whether he is going to withdraw the resolution.

Sri K. Satyanarayana : No, Sir.

Mr. Deputy Speaker : I will now put the amendment of hon. Sri Vavilala Gopalakrishnayya moved by him on 22-11-1963 to the vote of the House.

Sri K. Satyanarayana : Sir.

Mr. Deputy Speaker : The question is:

"In the non-official resolutions Nos. 1 and 2 to be moved by Sri S. Vemayya and Sri K. Satyanarayana for the words: 'two years' substitute the words: 'one year".

The amendment was negatived.

Mr. Deputy Speaker: I will now put the Resolution to vote.

Sri K Satyanarayana : I want to say a few words, Sir.

Sri P. Sundarayya : Right to reply, to the hon. member is there. I do not know how the hon. Deputy

Mr. Deputy Speaker : It is all right. If he wants to speak I would have not objected to it; but he never mentioned it. Therefore, I could not say any thing. He could have said that he wanted to speak.

Sri P. Sundarayya : The point is that when the Minister is answering questions, naturally the member who has moved will certainly like to have clarification before he replies to it.

Mr. Deputy Speaker: Enough time was given. There were many clarifications given.

Sri P Sundarayya: Clarification has nothing to do with the mover of the non-official resolution.

Mr. Deputy Speaker: He never made a reference that he wanted to speak.

Sri P. Sundarayya: But immediately the Minister sat you asked the Member "you are going to withdraw".

Mr. Deputy Speaker : When I called for Sri K. Satyanarayana 'whether he was going to withdraw', he could have said.…

Sri P. Sundarayya : It is not a question whether he is going to withdraw or not. The question is.…

Mr. Deputy Speaker: He could have said: "I would like to speak". Then I would have allowed him.

Sri P. Sundarayya: You should not put the question "whether you want to withdraw". First of all, whether the member wants to reply to it or not is the question.

Mr. Deputy Speaker : I think there is nothing irregular. He could have said.

Sri P. Sundarayya : So, you are not giving him right of reply?

Mr. Deputy Speaker: When I called for, he did not say that he wanted to speak.

Sri P. Sundarayya: But that is a very extra-ordinary procedure you are adopting. I cannot understand. Why should you ask the question: "Whether you are withdrawing it?" "Are you going to reply" that should be your question and not 'withdraw'. Naturally, when you asked: "Are you going to withdraw it", he said, he was not going to withdraw.

Sri K. Govind Rao: Mr. Speaker, Sir. The hon. member has already expressed that he wanted to speak before the motion was put to vote.

Mr Deputy Speaker: Who?

Sri K. Govind Rao: Mr. Kortala Satyanarayana, who, has moved the resolution.

Mr. Deputy Speaker: I did not hear him that way.

Sri K. Govind Rao: You did not hear him.

Mr. Deputy Speaker: I did not hear. Simply when I asked him: "Are you going to withdraw", he said: "I am not going to withdraw". Can I have the tape-recorder if it is there? Let me hear whether he said he wanted an opportunity to reply.

Sri P. Sundarayya: May I say: "Did he say that he is not going to reply and you can proceed with the other procedure?

Mr. Deputy Speaker: But he said, he is not going to withdraw.

Sri P. Sundarayya: Yes, when he said, he is not going to withdraw, it does not mean that he is not going to reply.

వీలైనది వుందని ప్రభుత్వం చెబుతున్నది. 17 లక్షల ఎకరాలు పంచారు. మిగిలిన దానిలో 25 లక్షల ఎకరాలు పంచటానికి వీలులేదని అంటున్నది. ప్రభుత్వం పంచిన దానితో తృప్తిపడండి అన్నట్లు నిషేధాలు పెట్టి భూమిని పంచకుండా వుండటానికి పూనుకొంటున్నది. తాము చేసేది సక్రమము, సరైనది అని చెప్పు కొంటూ వచ్చింది. ప్రభుత్వం ఈ విధంగా చేయటం పేద ప్రజలలో తీవ్రమైన ఆందోళనకు, అలజడికి కారణం అయినది. గైరాన్ భూముల విషయంలో కూడా నిషేధ ప్రాంతాలలో ఏమి చేర్చామో అవి అలాగే సాగాలి తప్ప మేము ఏమీ చేయము అని ప్రభుత్వం చెప్పటం భావ్యంగాలేదు. తెలంగాణాలో, 20, 25 సంవత్స రాలనుండి సాగు చేసుకొంటున్న వారిని తొలగించే కార్యక్రమం తీసికోవటం న్యాయం కాదని అది తీవ్రపరిణామాలకు దారితీస్తుందని మనవి చేస్తున్నాను. పేద ప్రజలకు ఏవిధమైన కన్సెషన్స్ ఇవ్వకపోగా వారికి వ్యతిరేకంగా చేయటానికి ప్రభుత్వం పూనుకొన్నదని రెవెన్యూ మంత్రిగారి ఉపన్యాసం స్పష్టం చేస్తున్నది. లంక భూముల విషయం మనకు తెలుసు. 21 వేల ఎకరాలు ఈనాడు పాటకు పెట్టబడుతున్నాయి. పేదలు సాగుచేసుకొంటున్న భూములనుండి వారిని తొలగించి ఆ భూములను వేలంకు పెట్టటం న్యాయమా అని అడుగుతున్నాను. లంక భూముల విషయం గాని, గైరాన్ భూముల విషయం కాని, ప్రాజెక్టుల క్రింద భూముల విషయం కాని ప్రభుత్వం ఆలోచించే స్థితిలో లేదు. జవానులకు 7 లక్షలు పంచటానికి వీలుంది అని చెబుతున్నారు. సిపాయి జమాదార్లను తొలగించటం లేదుకదా! అంతవరకు వారు వుంటారుకదా ఎందుకు ఆందోళన అని మంత్రిగార్లు అంటారు. సాగుదారుకు తను దున్నే భూమి తనదే అనే నమ్మకం లేకుండావుంది. గుంటూరు జిల్లాలోవున్న జవానుకు అదిలాబాద్‌లో, అదిలాబాద్‌లోని జవానుకు కృష్ణా జిల్లాలోవున్న భూమి ఇవ్వమంటారా. అది ఇబ్బందికాదా అని మంత్రిగారు అడుగు తారు. ప్రతి జిల్లాలోనూ భూస్వాముల ఆక్రమణలో వున్న బంజరుభూమి వేల కొలది ఎకరాలువుంది. రాయలసీమలో 5, 6 లక్షల ఎకరాలు భూస్వాముల ఆక్రమణలో వుంది. జవానులకు ఎప్పుడు భూమి ఇవ్వాలనుకొన్న భూస్వాముల ఆక్రమణలో వున్న భూమి వారినుండి స్వాధీనం చేసుకొని ఇవ్వవచ్చు. అంతేకాని సిపాయి జమాదార్లను తొలగించటం కాని, reserve చేయటంకాని ఎందుకో తెలియటం లేదు. రాజకీయబాధితుల సమస్యవుంది. అది ఈనాటిదికాదు. 1949 వ సంవత్సరంలో ప్రారంభం అయింది. ఆనాడు సిపాయి జమాదార్లను తొలగించ టానికి అవకాశం ఇచ్చే ఒక జి.వో 1563 జి.వో ప్రభుత్వం జారిచేసింది. ఆ జి. వోను అనుసరించి 1949, 50, 51 సంవత్సరాలలో ఒక్క గుంటూరు జిల్లాలో 3,4 వేల కుటుంబాలను తొలగించి రాజకీయ బాధితులకు provide చేయాలనుకోవటం జరిగింది. ఆనాడు బీద ప్రజలు అప్లికేషను పెట్టుకొంటే 'B' form లేదని 1563

member, the Minister to whose department the matter relates may after the mover has replied, with the permission of the Speaker, speak again when he has previously spoken in the debate or not."

Sri P. Sundarayya : Exactly, Sir, my point is that.

Mr. Deputy Speaker: There is nothing extra-ordinary in that.

Sri P. Sundarayya : No, not extra-ordinary. "With the permission of the Speaker" is there. If it is a normal procedure then he need not require your permission at all. It is only if he wants to make certain other points that have been made by the replier, then he must ask your permission and then speak.

Mr Deputy Speaker : I myself asked him whether he wants to reply. If he were to ask me, I would have given consent or no consent.

Sri P. Sundarayya : That is a different matter. Normal procedure is....

Mr. Deputy Speaker : That is right. He should rise and ask for permission.

Sri P. Sundarayya : Exactly Sir, if there is some point.

Mr. Deputy Speaker : There is nothing lost if I were also to ask him whether he wants to reply.

Sri P. Sundarayya : No, Sir. That is not the normal procedure. Because the Minister has already spoken on the debate giving the Government's point of view.

Mr. Deputy Speaker : And if he by himself asks, it is my discretion to give him permisson or not.

Sri P. Sundarayya : Give him or not to give [illegible]

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : yes, yes, he tried his level best but ముఖ్యంగా పేదవారిని బేదఖలు చేస్తున్నారని చెప్పారు. పేదలంటే ప్రభుత్వానికి కోపమున్నట్లు చెప్పారు. కాని అది వాస్తవం కాదు. పేదలకొరకు ప్రభుత్వం ఏమిచేసిందో ఒక్కరోజులో ఒక్క గంటలో చెప్పుటకు సాధ్యం కాదు. పేదల పరిస్థితులను బాగుచేయుటకు ఒక్క భూముల పంపకమే కాదు; మిగతా వాటిని గురించి కూడ ఒక చరిత్ర వ్రాయవచ్చు. కొన్ని వాల్యూమ్సు వ్రాయవచ్చు. కాబట్టి అదంతా ఒక్కసారే చెప్పుటకు సాధ్యంకాదు. ఎలెక్షన్సులో పేదలకు అవి చేస్తే బాగుంటుంది, ఇవిచేస్తే బాగుంటుంది అని చెప్పితే చెప్పవచ్చు. రాజకీయంగా ప్రతి పార్టీకి ఆవిధంగా తప్పకుండా చేయవలసి ఉంటుంది. కాంగ్రెసు పార్టీ మొదటినుండి పేదల పరిస్థితులను బాగుచేయుటకు ఎన్నో పనులు చేస్తున్నది. ఎన్నో లక్షల ఎకరాలను పంచడం జరిగింది. ఇక ముందు కూడ తప్పకుండా పంచుతాం. కాని సైనికులకు ఎక్కువ Consideration చూపవలసి ఉన్నదిగాన తాత్కాలికంగా ఆ పంపకం వాయిదావేశాం. అక్కడ కూడ కొన్ని అన్యాయాలు జరిగి ఉండవచ్చు. ఆ జరిగిన అన్యాయాలను సరిదిద్దడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఇక లీజెస్: ఆక్షన్సు పెట్టారన్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం బాగా ఆలోచించిన తర్వాతనే ఆ ఏర్పాటు చేయడం జరిగింది. 2/3 వంతులు ఆ విధంగా చేపిస్తారు. వంద ఎకరాలకు పైగా ఉన్న గ్రామంలో ఆ విధంగా చేయాలని నిర్ణయించాం. పూర్తిగా auction పెట్టి పేదవారిని దానిలో పాల్గొనుటకు అవకాశం లేకుండా చేయుటకాదు. Field Labour Cooperative societies ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక portion auction వేస్తున్నారు. రెండవ పోర్షన్ పోటీ లేకుండా ఆ సొసైటీస్‌కు ఇవ్వబడుతున్నది. Auction వేయుటలో కేవలం డబ్బు సంపాదన ప్రభుత్వ ఉద్దేశం కాదు. కృష్ణాబారేజి విషయంలో కూడ, ఆ ప్రాజెక్టు కట్టునప్పుడు ఈ account లో ఎంత డబ్బు తీసుకుంటామో దానిని రాబట్టాలని ప్రయత్నం చేస్తున్నది. తొలగింపబడిన వారికి కొంత సౌకర్యం కలిగించాలి. ఇవి అన్నీ సమన్వయం చేయు విధంగా చూస్తున్నది గాని పేదవారిని బేదఖలు చేయుటను ఒక కార్యక్రమంగా పెట్టుకున్నదని చెప్పడం న్యాయం కాదు. కాని prohibitary lands లో ఎవరున్నా వారిని బేదఖలు చేయవలసి ఉంటుంది. లేకపోతే సమిష్టిగా ఆ గ్రామానికే కష్టం పోతుంది. తెలంగాణ ప్రాంతంలో బంజరాయి భూములు ఇప్పుడు 10% ఉన్నవి. వాటిని తీసివేయుటకు సత్యాలు కూడ [illegible] ఆ గ్రామ సమిష్టి అవసరాలకు కావలసి ఉంటుంది. ఆ [illegible] అంతకంటె పేదవారు కూడ [illegible] ఉంటుంది. ఈ భూములమీద [illegible]

re: Repealing of the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Act. 1962 and the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962.

Sri A. Venkateswara Rao: Mr. Deputy Speaker, Sir, I beg to move :

"This Assembly takes serious note of the heavy financial burdens on the thousands of landholders in the State because of the Additional Assessment Act and the inability of the ryots to pay the same and recommends to the Government to repeal the Act. No. 22 of 1962, Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Act, 1962 and the Act. No 23 of 1962, Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962".

Mr. Deputy Speaker : Resolution moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఈ Resolution move చేయడానికి వున్న పరిస్థితులను నేను ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. అదనపు శిస్తు చట్టాన్ని గత సంవత్సరం ప్రభుత్వం తీసుకొచ్చిన సందర్భంలోనే ప్రజలవైపు నుంచి తీవ్రమయిన ఆందోళన రావటము యీ ఆందోళన ఫలితంగా తాలూకాలలో గ్రామాలలోని అనేకవేల మంది రైతాంగం యీ చట్టానికి వ్యతిరేకంగా అసమ్మతి ప్రదర్శనను జరపడం, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం, వెలాది ప్రజానీకం మన రాష్ట్ర రాజధానిలోనే యీ చట్టానికి అసమ్మతిసూచకంగా ప్రదర్శన జరపడం— యివన్నీ కూడా ప్రభుత్వానికి తెలిసిన విషయమే. అదేకాదు. ఈ చట్టానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ, మిగతా పార్టీలతోపాటు స్వతంత్రపార్టీ, ప్రజాపార్టీ ముఖ్యంగా కాంగ్రెసులోని ఒక ముఖ్యమైన వర్గము యీ చట్టానికి వ్యతిరేకంగా యీ ప్రదర్శనలో ఆందోళనలో పాల్గొన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఈవిధంగా ప్రజాభిప్రాయం యీ చట్టానికి వ్యతిరేకంగా ఉన్నా కూడా ప్రభుత్వం యీ చట్టాన్ని pass చేయించుకోవడానికి చాలా తొందరపడి మనం యిచ్చే అభిప్రాయాలను తీసుకోకుండా తనయొక్క బలాన్ని ఉపయోగించి majority ను ఉపయోగించి pass చేయించుకున్న విషయం మన కందరకు తెలుసును. అప్పుడే మొట్టమొదటిసారిగా యీ చట్టంపై చర్చ సందర్భంలోనే యిది scientific గాను rational గాను లేదని చెప్పుతూ ప్రభుత్వానికి Plan

ప్రజాస్వామికం అంటూనే, యితర రాష్ట్రాలలో ఉపసంహరించుకున్నకూడా మనం దానిని అట్టేపెట్టడంలో సమంజసత్వము లేదు. దీనినిబట్టి రాష్ట్రానికి వచ్చే ఆదాయం లెక్కకట్టితే 5 కోట్ల రూపాయలు వస్తుందని చెప్పారు. సవరణ చట్టం వల్ల యింకొక 1½ కోట్ల రూపాయలు తగ్గిపోతుంది. 1½ కోట్ల రూపాయలు వరకు relief యిచ్చామని చెప్పుతున్నారు. కాని మా లెక్కల ప్రకారం ప్రభుత్వానికి 5 కోట్ల కంటె ఎక్కువే వస్తుందని మా వాదన. సరే. ఎట్లావస్తుందనే వివరాలలోనికి నేను యిప్పుడు పోదలచుకోలేదు. ప్రభుత్వం చెప్పిన 5 కోట్లే కాకుండా అదనంగా ¾ కోట్ల రూపాయలు వస్తుందని అనుకున్నాము. దీనిని రైతాంగం నుండి వసూలు చేసేదానికి పూనుకున్నారు. మేము పదేపదే చెప్పుతున్నాం. ఉదాహరణకు Prohibition ఎత్తివేయాలని చెప్పాం. కాంగ్రెసు సభ్యులే చాలామంది సంతకాలుచేసి Chief Minister గారికి ఒక memorandum submit చేశారు. అదేకాదు. ఈమధ్యనే Central government కూడా యీవిషయంపై పరిశీలన జరపాలని ఒక కమీషన్‌కూడా వేశారు. ఆ కమీషన్ కూడా యీ Prohibition Policy విఫలం అయిందని చెప్పింది. ఎంతవరకు successful అయిందో వివరాలు సేకరించే నిమిత్తం యింకొక కమిటీ వేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా Ramamurthy Committee వేసింది. అది Central Government కు కూడా వ్రాసింది. అటువంటి పరిస్థితులలో యీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వానికి కావలసిన 5 కోట్ల రూపాయలే కాకుండా అదనంగా 10 కోట్లు మొత్తం 16 కోట్ల రూపాయలు ఆదాయం రావడానికి అవకాశాలు ఉన్నాయి. కాని ప్రభుత్వం వినిపించుకోలేదు. సరే నీరా షాపులు పెట్టారు. దీనివల్ల 1 కోటి రూపాయలుకన్నా పైగా వస్తుందని Prohibition Minister గారే చెప్పారు. మనకు ఆదాయం కావాలనుకున్నప్పుడు యితర మార్గాలద్వారా (అందులో మద్యనిషేధం ఒకటి) డబ్బు రాబట్టుకోడానికి పూనుకోవడం మంచిది. ప్రభుత్వంమాత్రం యీ ఆలోచనలో లేదు. Budget అంచనాలు ప్రకారముగా 1961—62 లో రివెన్యూ ఆదాయం (భూమిశిస్తు ఆదాయం) 11.39 కోట్ల రూపాయలు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది అప్పటిలో. 62—63 లో అంటే భూమి శిస్తు చట్టం Pass అయిన తర్వాత 16.60 కోట్ల రూపాయలు వస్తుందని చెప్పారు. 1963-64 లో మొత్తం ఆదాయం 118.18 కోట్ల రూపాయలు కాగా, 17.68 కోట్ల రూపాయలు యీ భూమిశిస్తు ద్వారా వస్తోందని ప్రభుత్వం యొక్క లెక్కలే తెలుపుతున్నాయి. అందువల్ల అమాంతం యీ భూమిశిస్తు 7 కోట్ల రూపాయల నుంచి 11 కోట్ల రూపాయలకు 11 కోట్ల

అర్థమౌతుంది. అయితే ఈ సంవత్సరం మీరు ఇచ్చిన లెక్కల ప్రకారంగా రెవిన్యూ బకాయిలు 9 కోట్లు మీరు చూపించారు. ఈ 9 కోట్ల రూపాయలు పోయిన మార్చి నెలవరకు మీరు చూపించారు. ఇందులో అదనపు శిస్తు చట్టము ప్రకారం వచ్చింది ఎంత ఉన్నది అనే వివరాలు లేవు. అయినా 9 కోట్ల రూపాయలున్నాయి. ఇంకా ఇతర బకాయీలు చూసుకొన్నట్లయితే కేవలం తెలంగాణాలో excise బకాయీలు 4 కోట్ల పైన ఉన్నాయి. వాటిప్రకారంగా sales tax బకాయీలు ఉన్నట్లు Finance Minister గారు ప్రకటించారు- తక్కువ బకాయి లున్నాయని ప్రకటించారు. అవి అన్నీ ఎవరిచేతులలో ఉన్నాయి. వేరే మార్గాలను వెదకాలని అనుకుంటున్నప్పుడు ఇవన్నీ గవర్నమెంటుకు రావలసిన ఇన్ని బకాయిలు పెద్ద పెద్ద భూస్వాముల చేతులలో ఈ బకాయీ లున్నాయి. ఎంతవరకు వాటిని వసూలుచేశారు. ఈ పద్ధతులలో చూచుకున్నపుడు గవర్నమెంటుకు వస్తున్న ఆదాయము, ప్రభుత్వం ప్రకటిస్తున్న లెక్కల ప్రకారం తక్కువ ఉండి ఎక్కువ వస్తున్నది అనేది తెలుస్తుంది. ఈ అమానుష చట్టాన్ని కొనసాగించడానికి లేక దానిని ఇదేప్రకారంగా permanent గా చేయడానికి యత్నించవద్దు. ఇది చట్టానికి విరుద్ధం, Constitution కు విరుద్ధము, ఇదివరలో ప్రకటించిన settlement rules కు Settlement Act కు కూడా విరుద్ధము. 10 సంవత్సరాలకు ఒకేసారి సెటిల్‌మెంటు జరుగుతుంది. ఆ సెటిల్‌మెంటులో భూములయొక్క మంచిచెడ్డలనుబట్టి ఆ ప్రాంతంలో ఉండే నీటి సౌకర్యాలను బట్టి అక్కడ వాతావరణాన్నిబట్టి soil యొక్క fertility ని బట్టి ఎంత రేట్ ఉండాలనేటటువంటి ఒక scientific basis లో revise చేయడమనేది జరుగుతుంది. ఇది మనకు ఉన్న అనుభవము. సెటిల్‌మెంటు ఇప్పుడు జరుగుచున్నది- 10 సంవత్సరాల క్రితం జరిగింది. Settlement జరిగినప్పుడల్లా ఇంతో అంతో పెరుగుతుంది. మళ్ళీ settlement జరుగుతున్నప్పుడు కూడా soil మంచిచెడ్డలను బట్టి sources ను బట్టి, fertility ని బట్టి, production ను బట్టి, అన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఆ area లో చూచుకొని settlement ratio వేస్తూ ఉంటారు. ఒకవైపు ఒక చట్టాన్ని తయారుచేసుకొని ఆ ప్రకారంగా, శిస్తును ఏర్పాటు చేసుకుంటూ పోతున్నపుడు రెండోవైపు ఈ చట్టాన్ని తీసుకొచ్చి scientific approach లేకుండా చేయడం మంచిది కాదు. అదనపు శిస్తు చట్టాన్ని బట్టి 100% పెంచామన్నారు. కొన్నికొన్ని సందర్భాలలో 800% కూడా అయింది. Maximum, minimum అని పెట్టారుకూడ. సీలింగ్ పెట్టినప్పుడు

ఎస్తున్నది. అదేప్రకారంగా ఈ తరాలవారిగా చూచుకొన్నప్పుడు ఈ పద్ధతులలో అది పెరుగుతున్నది. శ్రీకాకుళమే కాదు, కృష్ణాజిల్లాలో కూడా అదే పద్ధతి అవుతుంది. తెలంగాణాలో విషయంగురించి, ఒక ఉదాహరణ చెప్పుతున్నాను. నరసంపేట తాలూకాలో పాకాల tank ఉన్నది. అది అయిదువేలకు పైన 20 వేలకు లోపు source క్రింద వస్తుంది. అక్కడ రెండు ఆనావారీలు పెట్టారు. రెండు slabs పెట్టారు. ఆ రెండు slabs ప్రకారంగా 12 వేల ఎకరాలు ఈనాడు సాగులో ఉన్నది. 12 వేల ఎకరాలకు అదనపు శిస్తు చట్టము తీసుకురాక ముందు average rate 8 రూ.లు ఉంటె, అది 100% గనుక పెంచినట్లయితే 16 రూ.లు అవుతుంది. కాని మొత్తము ఈ 12 వేల ఎకరాలకు అప్పుడు 8 రూ.ల ప్రకారం ప్రభుత్వానికి వచ్చిన శిస్తు ఆదాయం ఎంత అని చూచినట్లయితే 96 వేల రూపాయలు, కాని 8 రూ.ల నుంచి 20 రూ.ల వరకు పెంచేటప్పటికి 2 లక్షలు, 40 వేల రూపాయలు దానివల్ల శిస్తు ఆదాయం వస్తుంది. దానిని మరి ఈనాడు రెండు slabs చేసి 15—18, 12—15 అని రెండురకాలుగా చేశారు. ఈ రెండురకాలుగా చేసినప్పటికి more than hundred per cent పెరిగినవి ఉన్నాయి. ఆరకంగా ప్రభుత్వము ఇచ్చిన relief ఎంత అని చూచినట్లయితే, 40 వేలు రూపాయలు relief ఇచ్చారన్నమాట. అంటే ప్రభుత్వము ఇంకా వసూలు చేయలేదు, లేక relief ఇచ్చిందికాదు, ఆవిధంగా లెక్కవేసి చెప్పు తున్నాను. అయితే, మొదటి చట్టముతో పోల్చి చూచుకొన్నప్పుడు ఇదేమీ relief కాదు, substantial గా more than 100 per cent పెంచారు. అక్కడ ఉన్నటువంటి existing settlement rates కు వ్యతిరేకంగా ఈ చట్టము ద్వారా దానిని పెంచడం జరిగింది. ఆప్రకారంగానే మిగతా ప్రాంతాలలోకూడా అనేకమంది సభ్యులు అనేకం చెప్పడం జరిగింది. ఈవేళ ప్రొద్దున ఒక ప్రశ్న సందర్భంలో కూడా చెప్పారు. నద్దీనాలా గురించి ఏమిటి, అది definition లో లేదు కాబట్టి పత్తికాలవ అనేది అందులో స్పష్టంగా ఉంటే తప్ప మేము దానిని recognise చేయము అని క్రింది ఆఫీసర్లు చెప్పుతున్నారు. నద్దీనాలా లేకుంటె అది పారడం కష్టము అనికూడా చెప్పడం జరిగింది. అది క్రిందికి వచ్చేటప్పటికి అది తీరా పాటించడం లేదు. ఈ పరిస్థితులలో ఈ చట్టాన్ని ప్రభుత్వము ఎంత త్వరగా మానుకొంటె అంత మంచిదని నా అభిప్రాయము. ఇంకొకవిషయము. Scientific approach లో మనిషియొక్క ఆదాయాన్ని బట్టి పన్ను వేశారా అంటే లేదు. భూమియొక్క fertility ని బట్టి వేశారా అంటే లేదు, లేక

ఉన్నవాళ్ళ యొక్క ధాన్యాన్ని వ్యాపారంలో కొని నిలవచేసినటువంటి షావుకార్లకు ఈ ధాన్యము ధరలయొక్క పెరుగుదల ఉపయోగపడుతుంది గాని అసలు రైతుకుమాత్రం, actual cultivator కు మాత్రం, దీనివల్ల లాభము రావడం లేదు కాబట్టి పంట పెరిగింది, ధరలు పెరిగినాయనే వాదన ఈ అదనపు శిస్తు చట్టము మీద రుద్దడానికి వర్తించదు. పోనీ, రైతుకు కావలసిన వస్తువులు, కొనుగోలు పరిస్థితి ఏమిటి? ఆ పరిస్థితిగనుక చూచినట్లయితే, గత 10 ఏళ్లలో 63 per cent పెరిగిందని లెక్కలు ఇచ్చారు. వ్యవసాయం సరుకులు, పనిముట్లు ఎరువులు ఇవన్నీ 63 per cent పెరిగిందని చెప్పడం జరిగింది. కాబట్టి ఒకవైపు పండించిన ధాన్యానికి నికరపు ధర లేకపోవడమువల్లను, పంటలు సరిగా పండుతా యనే గ్యారంటీ లేకపోవడంవల్లను, పంట పండించేటటువంటి రైతుకు కావలసిన ఇనుము అటువంటి ఇతర పరికరాలు చౌక ధరలకు దొరకక పోవడంవల్లను, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఈ చట్టమును తీసుకువచ్చిన approach సరియైనది కాదు అని తేలిపోతుంది. రైతాంగము యొక్క బాధలు, వారి కష్టాలు ప్రభుత్వము గమనములోకి తీసుకోకుండా, కేవలం ఇదిగో ఈ చట్టము pass చేశాము, దీని ప్రకారం మాకు రావలసిన డబ్బును రాబట్టుకొంటున్నాము అనే వైఖరిని ప్రభుత్వము ఇప్పటివరకు కూడా తీసుకొన్నది. ఈ వైఖరి మారాలి. ఇది కేవలం ఈ resolution వల్ల మారుతుందని చెప్పలేను. ప్రజాందోళనవల్లనే ఇది జరగవలసి యుంటుంది. ప్రజలు అప్పుడే ఈ విషయంగురించి సత్యాగ్రహం చేయడానికి కూడా ఎందుకు వస్తున్నారు. ఎందుకంటే వారియొక్క కష్టాలను కేవలం చెప్పుకొంటే వినేదికాదు ఈ ప్రభుత్వము అని కేవలం ప్రజాందోళన ద్వారానే ఈ ప్రభుత్వము తన policies ని మార్చుకొంటుంది; అటువంటి స్వభావము కలది అనే సంగతి గత చట్టము తీసుకువచ్చిన మార్పులవల్ల తెలిసింది. ప్రజలందరు కూడా ఏకమై, వారి కష్టాలను, బాధలను, ఈ అదనపు శిస్తు చట్టము వల్ల వచ్చిన కష్టాలను వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెద్దగా ఆందోళన, సత్యాగ్రహము చేయడానికి తయారవుతున్నారు. మొన్ననే బలరామ రెడ్డిగారు ఒక ప్రకటన చేశారు, ఎకరానికి రెండు బస్తాల చొప్పున మేము ఈ సంవత్సరం అదనంగా వసూలు చేయబోతున్నామని. వారు ఒక రేటు ప్రకటించారన్నమాట. ఈ నాడు market rate చూచినట్లయితే, అది ఏమాత్రము సరిపోదు. పోనీ, అది ఎంతవరకు పెంచుతున్నారు! క్వింటాల్ 27, 28 రూ.లు ఉన్నదానిని 30 రూ.లకు పెంచుతున్నారంటే, 14 సేర్ల కుంచానికి మూడు రూపాయలుకూడా

లేదు. ఇతర రాష్ట్రాలలో ప్రకటించిన రీతిగా ఈ ప్రభుత్వం కూడ ప్రకటిస్తే ప్రజలు సంతోషిస్తారు; ప్రభుత్వమే చేసిందనుకుంటారు; కనుక ప్రతిపక్షాలు తెచ్చారు కాబట్టి ప్రభుత్వం చేశారని అనుకొంటారనే ప్రతిష్ఠ సమస్యగా చూడకుండా, ఇప్పటికైనా ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రాఘవులు : అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. అదనపు శిస్తు చట్టానికి వ్యతిరేకంగా గత సంవత్సరం ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన జరిపి ఇక్కడకు యాత్రికు కూడవచ్చి మెమోరాండం కూడ సమర్పించడం జరిగింది. అప్పుడు దేశం ఒక పెద్ద విపత్కర పరిస్థితిలో ఉన్నదని, ప్రభుత్వానికి ఇలాంటి సమస్యలు తెచ్చిపెట్టడం సరైనది కాదని, తరువాత వ్యవహారం మాట్లాడుకొనవచ్చునని అంటే అప్పుడు రైతాంగాన్ని తమ పోరాటాన్ని ఆపుచేసుకొనుట జరిగింది. అప్పుడు ప్రభుత్వం ఈ చట్టం తీసుకురాము అని చెప్పినట్లుకూడ విన్నాము. కాని ఈ చట్టం ప్యాస్‌చేశారు. ఇదివరకే పన్నుల భారంతో క్రుంగుతున్న రైతాంగపై మళ్లీ అదనపు శిస్తు అంటూ వేశారు. రైతాంగానికి ఈ పన్నులభారం పెద్ద తలబరువుగా ఉన్నదనే సంగతి ప్రభుత్వానికి తెలిసిన విషయమే. ఇదివరకు ఉన్న పన్నులే కట్టుకొనలేక పేద రైతులు చాల ఇబ్బందుల పాలవుతున్నారు. గత సంవత్సరం శిస్తు వసూలు సమయంలో ఎన్నో గ్రామాలలో రైతుల పశువులను తీసుకుపోయి నిర్బంధంగా వసూలుచేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనితోబాటు ఇంకా లోకల్ సెస్ అని రూపాయకు నాలుగణాలు వసూలుచేయాలన్నారు. శిస్తు రెమిషన్ ఇచ్చినప్పటికీ ప్రకృతి కారణాలవల్లగాని, చెరువులు తెగిగాని, వర్షాలులేకగాని, పంటలు పండకగాని, అలాంటి పరిస్థితులలో శిస్తు రెమిషన్ ఇచ్చినప్పటికీ లోకల్ సెస్ మాత్రం వసూలు చేస్తాము అని ఒక G. O. గవర్నమెంటు జారీచేసింది. పంటపోయి శిస్తు రెమిషన్ ఇచ్చిన సందర్భంలో కూడ లోకల్ సెస్ తప్పని సరిగా వసూలు చేయాలంటే అదిచాల దారుణమైన విషయం, చాలా అన్యాయం అవుతుంది. కొన్ని చెరువులలో తట్టు భూములు పట్టాలు అయినవి తెలంగాణాలో చాల ఉన్నవి. ఆబీలో అవి మునిగిపోతాయి; అవి కాస్తుకు రావు. అలాంటి వాటికికూడ ఈ G. O. వర్తిస్తుందని, రూపాయకు నాలుగణాలు చొప్పున వసూలు చేయడం జరుగుతోంది. చెరువులు తెగిపోయి పంటలుపోయిన వాటికి శిస్తు రెమిషన్ ఇచ్చినప్పటికికూడ ఈ సెస్ వసూలు చేస్తాము అంటున్నారు. అది సరైనది కాదు; ఆ G.O ను ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

వేస్తున్నారు. ప్రభుత్వానికి డబ్బు కావాలి; ప్రాజెక్టులు కడుతున్నాము: ప్రణాళికలు వేసి అమలుజరుపుతున్నాము; అటువంటప్పుడు పన్నులు వెయకపోతే డబ్బు ఎట్లా వస్తుందని అంటున్నారు. ప్రభుత్వానికి డబ్బు కావాలంటే పెద్దపెద్ద బేంకర్స్ పైన, కోటీశ్వరులపైన హెచ్చు పన్నులువేసి ప్రభుత్వం ఎందుకు డబ్బు వసూలు చేయకూడదని అడుగుతున్నాను. పెద్ద వారిపై, కోటీశ్వరులపై హెచ్చు పన్నులు వేస్తూ యీ ప్రభుత్వం చట్టం తీసుక రావటానికి ఎందుకు తొందరపడదో అర్థం కాకుండా ఉంది. సిలోన్‌లాంటి చిన్న చిన్న దేశాలు బ్యాంకులు జాతీయం చేసినవి. భారతదేశంలో కూడ బ్యాంకులను ఎందుకు జాతీయం చేయకూడదని అడుగుతున్నాను. బ్యాంకులు జాతీయం చేస్తే మనకు కొన్ని కోట్ల రు. లు ఆదాయం వస్తుంది. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వములు భూమిశిస్తు హెచ్చింపు బిల్లును రద్దుచేశారు. మన ప్రభుత్వం కూడ రద్దుచేయాలని కోరుతున్నాను. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఒక స్త్రీ వచ్చారు. అలాగే సిలోన్ ప్రధాన మంత్రి కూడ స్త్రీ. వారు మాతృ హృదయంతో వ్యవహరిస్తున్నారా అనిపిస్తున్నది. వారు పేదలకు పన్నుల భారం లేకుండా చేశారు. శ్రీ వెంకటేశ్వర రావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. లోకల్ సెస్స్ జి. ఒ. ను కూడ రద్దు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ తీర్మానానికి నా సవరణ ప్రతిపాదిస్తున్నాను. "Add the following at the end of the Non-official Resolution No. 3 to be moved by Sri A. Venkateswara Rao : and also the notification (as Per G. M Os. No. 168, Revenue, dated 31st January, 1963) under Section 1 of the Andhra Pradesh (Andhra Area) Irrigation Cess Act, 1865." ఈ టాక్సేషన్ చాలా ఓవర్ బర్డెన్‌గా ఉంది; అని ప్రజానీకమంతా గొంతెత్తి కేకలేశారు. దాదాపు కార్యాచరణకు కూడ నిర్ణయించుకొన్న సమయంలో మన దేశంపై విదేశ దండయాత్ర జరిగినందువల్ల దేశరక్షణ ప్రాధాన్యాన్ని అందరూ గుర్తించి అప్పుడు తాత్కాలికంగా యీ ఉద్యమాన్ని విరమించుకోవలసివచ్చింది. ఒక సంవత్సరం దాటిపోయింది. అప్పుడున్న ఎమర్జెన్సీలో చాలా మార్పులు వచ్చినవి. ఈ ఎమర్జెన్సీలో పెద్ద పెట్టుబడిదారుల, గుత్త వ్యాపారస్థుల చట్టా వ్యాపారాన్ని నిషేధించింది. ఇప్పుడు ఆ నిషేధం తొలగించి గుత్త వ్యాపారం చేసేవాళ్లకు మళ్ళీ చట్టా వ్యాపారానికి సర్వాధికారాలు ఇచ్చారు. బై-ఎలక్షన్స్

స్టేట్స్ 185 కోట్లకు తగ్గించినందువల్ల ప్రమాదం లేదు. ఎందుకంటే 800 కోట్ల రు.లు అదనంగా వస్తుంది. స్టేట్స్‌కూడ మొట్టమొదట యీటాక్స్ వేసినప్పుడు 3 కోట్లు, రెండు కోట్లువస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో లాండ్ రెవిన్యూ 1961—62 లో 10 కోట్ల 21 లక్షలు- 1962-63 లో 16 కోట్లు వస్తుందని చూపించినారు. 1963—64లో 17 కోట్ల 68 లక్షలు అంటే 7 కోట్ల 68 లక్షలు రు. లు అదనంగా వస్తుందని లెక్క వేశారు. మేము 10 కోట్ల వరకు వస్తుందని అనుకొన్నాము. మన ముఖ్య మంత్రిగారు 3 కోట్లో, 5 కోట్లో (ఇంకా మాకు లెక్క లేదు) వస్తుందని చెప్పారు. మూడు కోట్లో, ఐదు కోట్లో వస్తే అసలు యీ అవస్థ అంతా ఎందుకు? ప్రతి వారిని బాధపెట్టటం ఎందుకు? లాండ్ రెవిన్యూ ఎరియర్స్ ఎంత ఉన్నవో మొన్న శాసనసభలో ఒక లిస్ట్ పెట్టారు. 31-3-63 వరకు ఉన్న లాండ్ రెవిన్యూ ఎరియర్స్ జిల్లాలవారిగా లెక్క ఇచ్చారు. జిల్లాలవారిగా మొత్తం 9,83,26,962 రు. ఎరియర్స్ వసూలు కావసిందని ప్రభుత్వం చెప్పింది. ఎక్సైజ్‌లో లెక్క వేసు కొన్నట్లయితే 2 కోట్ల రు. కనీసం రావలసి ఉన్నది. సేల్సుటాక్స్ 3 కోట్ల రు. లు వసూలు చేసుకోవలసి ఉన్నది. లోన్స్ 4 కోట్ల 70 లక్షలు రు. లు రావాలని చెప్పారు. మొత్తంగా ఆంధ్రరాష్ట్రంలో రావలసిన బాకి 19 కోట్ల 83 లక్షలు— అంటే దాదాపు 20 కోట్ల రు. బాకీలు ఏ కారణవల్లం నైనాసరే రావలసి ఉంటుంది. ఈ 20 కోట్ల రు. లు ఎరియర్స్ కలెక్ట్ చేయటానికి ప్రభుత్వానికి సమర్థత లేకుండా ఉంది. అయితే బీద బిక్కి వారి కుండ తట్ట బయటపారేసి వారి నుండి డబ్బు వసూలు చేసేందుకు సమర్థత ఉందికాని, పెద్దవారినుండి బకాయిలు వసూలు చేసే సమర్థత యీ ప్రభుత్వమునకు లేకుండా ఉంది. బీదవారినుండి మాత్రం ఖచ్చితంగా వసూలు చేస్తున్నారు.

(Mr. Speaker in the Chair)

Land revenue యివ్వలేదని బంజరు భూమిని సాగుచేసుకొనే చంద్రాజుపాలెం శివారు కంజిపాడులోని మాదిగతని యింటికి వెళ్ళి రెండు సంవత్సరాలది యివ్వమంటే, వాడు నేనేమీ యివ్వలేనండీ అంటే మేకను జప్తుచేశారు. ఆ మేక పాసి పిల్లకు ప్రాణంవంటిది. మేకను ఆ పిల్ల పట్టుకుంది. 'ఏమిటి ఆ మెపట్టుకుంది' అంటే— 'ఆ మేకను పట్టుకెడితే ఆ పిల్ల ఏడుస్తుంది' అని చెబితే వెంటనే పోలీసులకు రిపోర్టు చేశారు. లాండు రెవిన్యూ వసూలు చేయబోతుంటే ప్రొటెస్టు చేశారని. ఇప్పుడు కేసు నడుస్తున్నది. ఎక్కడా మేము రిగ్రెసివ్‌గా వసూలు

ప్లానింగ్ మినిష్టర్ గారు నందగారు మొన్న జయపూర్ లో మాట్లాడుతూ దాదాపు 500 కోట్ల రూపాయలు ప్లానింగ్ లో యింతవరకు దుబారా ఖర్చు చేశాము అన్నారు. అసలు ప్లానింగ్ కొరకు మనం ఖర్చు చేయాలనుకున్నదే తక్కువ. అందులో యింత దుబారా జరిగితే యింకేమి అభివృద్ధి మనం సాధించగలమో ఆలోచించండి. "...... subject to availability of resources of Rs. 8,000 crores, out of which Rs. 4,195 crorses is expected to be spent in the first three years" 4,195 కోట్ల ఖర్చులో waste of plan 500 కోట్లవరకు వున్నదని ప్లానింగ్ మంత్రిగా పనిచేసినవారు చెబుతున్నారు. ప్రజలవద్దకు వెళ్ళి plan కు అయ్యే ఖర్చు చేస్తున్నాం అంటారు. మంత్రుల యిళ్లకు 25 వేల రూపాయలవరకు ఖర్చు చేసుకుంటున్నారు. చిన్న చిన్న accounts అని వ్రాసివేస్తున్నారు. ఖర్చు ఖర్చు చేసేప్పుడు దాని విలువ ఏమి అగుపడడంలేదు. Road Transport Corporation తీసుకు వచ్చారు. దానిని 90 లక్షల దండగతో నడుపుతున్నారు. Loans float చేస్తున్నాం అంటున్నారు. ఈ loans float చేసేప్పుడు ఏమి జరుగుతున్నదో ఒకసారి చూడండి. కలెక్టర్లకు తహసిల్దార్లకు నోటీసులు పంపించారు. 'మీరు యీ అలాట్‌మెంటు యిచ్చాము, ఆ అలాట్‌మెంటుపై తీసుకురండి' అని, వడ్డీ దీనికి తెలుసుకోవడంలేదు. మేము announce చేసిన intrest కు వ్యాపారస్థులకు కావలసిన interest కు $2\frac{1}{2}\%$ తేడా వస్తున్నది. ఆ తేడా పూడ్చడానికిగాను డబ్బు తీసుకురండి అంటున్నారు. ప్రతి డివిజను యితర ఆఫీసర్లను 10, 15 వేలు తీసుకురమ్మంటున్నారు. 'మాకేమైనా దీనివలన ప్రయోజనం వుంటుందా' అని ప్రజలు అడిగితే 'దేనికి ప్రయోజనమండి' అంటారు. 'అయితే మాకు అభ్యంతరంలేదు' అని వారు యిస్తున్నారు. నిజానికి దేశంయొక్క ప్రయోజనం కొరకేనా యిది ? గుంటూరు, బెజవాడ, హైదరాబాదులలో వ్యాపారం చేసుకునే వారికి లాభాలు చాలక యింకా యివ్వాలని ప్రయత్నం. ఆ రోజుల్లో మనం ఆ ప్రక్కనే వుంటే దేనికొరకు ఎంత race జరిగిందో అర్థం అవుతుంది. ప్రతివాడూ పోయి తహసిల్దారును నాకు యిప్పించండి నాకు యిప్పించండి' అని అడిగేవాడే. ఎందుకంటే, అందులో వచ్చే కమీషన్ కోసం. ప్లానింగ్ లో జరుగుతున్న యింత wastage కు ఏమి జవాబు చెబుతారు ? దాని ప్రయోజనం ధనిక వర్గానికి పోతున్నదేగాని, క్రింది వర్గానికేమీ పోవడం లేదు. ఇది నేను చెప్పడమే కాదు. మహాలనబీస్ కమిటీ చెప్పింది. జయప్రకాశ్ నారాయణ్ కమిటీ చెప్పింది. ప్రతివారు చెబుతున్నారు. టాక్సు మాత్రం

కనుక నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే—అదనంగా పన్నులు వేయకుండా యీ పరిస్థితిని మనం చక్కబరచుకునే అవకాశం వున్నది. కనుక దీనిని యీ సంవత్సరం వరకైనా ఆపండి. ఎక్కడయితే దుబారా ఖర్చువుందో దానిని సరిదిద్దుకొనడానికి అవకాశం వున్నది. 20 కోట్ల అప్పును వసూలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం వుండి యింకా 10 కోట్ల రూపాయల పన్నులు వేస్తాం అనడం ఏ విధంగా న్యాయంగా వుంటుందని నేను అడుగుతున్నాను. చిన్నవారిపై తప్ప పెద్దవారిపై యివి వసూలుచేయరు. అప్పుడు వారు తప్పక ఎదురు తిరగవలసి వస్తుంది. ఆ స్థితిలో మాత్రం దేశాన్ని పెట్టవద్దని కోరుతున్నాను. వారికి ఉత్సాహం యిచ్చే విధంగా చేయాలి, అందుకుగాను దీనిని withdraw చేయండని కోరుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు : అధ్యక్షా, ఈ అదనపు శిస్తు చట్టమును ప్రతిపక్షమువారు ఉపసంహరించుకోమంటున్నారు. ఇది చాల ప్రధానమైన సమస్య. అందుకనే, సంవత్సరం క్రితం యీ శాసనసభలో చాలా సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. బిల్లును పాస్ చేసుకోవడం జరిగింది. ఈ అదనపు శిస్తు చట్టం ఏ పరిస్థితిలో విధించవలసి వచ్చిందో చాలా వివరాలతో కూడా తెలియజేయడం జరిగింది. మొత్తంమీద యిది అందరూ అంగీకరించినదే. ఈనాడు మోసే భారం కంటే ఏ ఒక్క నయాపైసా భారం ఎక్కువ అయినా అది అదనంగానే రైతుపై భారం అని అందరూ అంగీకరించినప్పటికీ, ప్రణాళికార్థంగా సంవత్సరానికి సంవత్సరం మన పెట్టుబడులను అధికం చేసుకుంటూ మూడవ ప్రణాళికలో మన వనరులను మరింతగా అభివృద్ధి చేసుకుంటూ, అలాగే కేంద్రం నుండి వచ్చేదేగాక, రాష్ట్రంలోని రుణాలుగాక, మూడవ ప్రణాళికలో 40,48 కోట్లదాక మన వనరులను పెంచుకోవలసిన అవసరమున్నదనే విషయం అందరూ గుర్తించినదే. ఆ దృక్పథంతోనే, ప్రణాళికలో పంచుకున్న మన కార్యక్రమాలను సక్రమంగా కొనసాగించుకునే నిమిత్తం ఈ అదనపు శిస్తును విధించుకోవలసి వచ్చినది. సుదీర్ఘంగా ఆలోచించి, అవసరమైతే డివిజన్ కూడా కోరే అనేక మార్పులు చేసుకుని దీనిని పాస్ చేసుకొనడం జరిగి సంవత్సరం గడిచిపోయింది. లెక్కల ప్రకారం యీ సంవత్సరం రైతులు అదనపు శిస్తులు చెల్లించడం జరిగింది. తెలంగాణాల్లో మాగాణి భూములలో ఎక్కడయితే నూటికి మూరుపాళ్లు పెరిగింది అంటున్నారో అక్కడ 40% కంటే ఎక్కువ పెరగలేదని మాకు తెలిసిన లెక్కల

దుర్వినియోగం జరుగుతున్నదని. తగు కట్టుదిట్టాలు చేసి, దీనిని క్రమబద్ధం చేయవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాం. ఆ మేరకే, సంజీవరెడ్డిగారి ప్రభుత్వంలో జిల్లాపరిపాలనను సమర్ధవంతం చేస్తే యీ దుబారాను తగ్గించడానికి అవకాశం వుంటుందని, సీనియర్ ఆఫీసర్సును కలెక్టర్సుగా నియమించే కార్యక్రమం తీసుకున్నారు. ఈ కొద్దిరోజుల అనుభవం ద్వారా మేము గమనించినదికూడా సీనియర్ ఆఫీసర్స్ నియామకంవల్ల తప్పకుండా మంచి ఫలితాలు కలుగుతాయని. ఆ శుభ సూచనలు కనబడతాయని విశ్వాసం యిప్పుడిప్పుడే కలుగుతున్నది. దుబారాను తొలగించండి అని చెప్పడంలో ప్రతిపక్షానికంటే మేమేమీ వెనక్కుపోవం. దుబారాను తొలగించమనే మేముగా కోరుతున్నాం. ఈనాడు రైతులయొక్క అవసరాలు, సౌకర్యాలు తీర్చడానికి ఎక్కువగా ప్రయత్నించవలసి వుంది. ఇనుము, సిమెంటు, జింకుషీట్సు మొదలైన పట్టణాలలో దివ్యమైన భవనాలకు ఎక్కడనుండి వస్తాయో తెలియదుగాని, పల్లెటూళ్ళలోమట్టుకు ఒక రేకు కావాలంటే దొరకదు. ఆరు మాసాలు ఆఫీసర్స చుట్టూ తిరిగినా మోక్షం వుండదు. గ్రామీణ ప్రజానీకంలో యిది మేము చూస్తున్నాం. అయితే దీనిలోకూడ అనేక యిబ్బందులు వుండవచ్చు. ఆ యిబ్బందులను తొలగించడానికి గాను ప్రభుత్వం తక్షణమే తీసుకోవలసిన చర్య ఏమంటే—అర్బన్ ఏరియాలో పెరుగుతున్న కోటాను కాస్త తగ్గించి, గ్రామాలకు పెంచండి. తద్వారా వ్యవసాయ అవసరాలకు యిది ఎంతో పనికివస్తుందని మనవిజేస్తున్నాను.

రైతుకు ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడం ప్రధానమైన విషయం. 4-5 సంవత్సరములనుంచి వున్న ధర తీసుకొని ఒక్కొక్క బస్తా ఏవరేజిధరకు మూడు రూపాయలైనా ఖచ్చితంగా పెంచి ప్రభుత్వం కొనడానికి సిద్ధంగావుంటే రైతుకు కూడ తృప్తివుంటుంది. ఈ మధ్య బలరామిరెడ్డిగారు ఎకరానికి రెండు బస్తాల ధాన్యం యివ్వాలని ప్రకటనచేశారు, ఎకరానికి రెండుకాదు, నాలుగు బస్తాలు కూడ యిస్తారు. ఏవరేజి రేటుపైన అదనంగా 3 రూపాయలుచేసి ప్రభుత్వం కొనడానికి సిద్ధంగావుంటే రైతు పండించే ధాన్యానికి అధికధర వస్తుంది. కాబట్టి అతను ప్రభుత్వంతో సహకరిస్తాడు. న్యాయమైన రేటు వచ్చింది తే తృప్తి కలిగి వుంటుంది. అదనపు శిస్తు వేసినప్పటికీ కూడ రైతు పండించే ధాన్యానికి పెచ్చుధర వస్తే ముందుకువస్తాడు. ప్రభుత్వం ధనాన్ని యీ విధంగా వసూలుచేసుకోవచ్చునని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం భూకామిలన్నీ స్పెషల్ డ్రైవ్ తీసుకొని యీ కొంప

ముందు వారు నడపబోయే ఉద్యమానికి ఉపయోగపడుతుందని తెచ్చేరేమోగాని ఎమర్జన్సీ లేదని మిత్రులు అనుకోడం సరైనదికాదు. దేశరక్షణ బాధ్యతను దృష్టిలో వుంచుకొని పన్నులు పెంచుకుంటూ ఒక అడుగు ముందుకు వేయవలసిన అవసరం వుంది. వారు యీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని నిర్మాణయుతంగా రైతుకు యితోధిక సేవచేయడానికి కావలసిన కార్యక్రమాలు త్వరితగతిని అమలు చేయడానికి ప్రభుత్వాన్ని కోరవలసివుందని చెబుతూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, మన దేశంలో ఆహార పదార్థాల ఉత్పత్తి చాల కుంటుపడుతున్నదని కేంద్ర ప్రభుత్వం కూడ చెబుతున్నది. స్వయం సమృద్ధిని సాధించాలంటే చాల దినాలు పట్టేటట్లు వున్నది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థికవిధానం, పన్నుల విధానములేనని చెప్పవలసి వుంటుంది. ఒకటి రెండు సందర్భములలో నెహ్రూగారు, నందాగారు కూడ నీటి శిస్తు హెచ్చుచేస్తే ఫుడ్ ప్రొడక్షను దెబ్బతింటుందేమో పరిశీలించాలని చెప్పారు. కాని అది పరిశీలింపబడలేదు. దేశానికి ఆహారం కావాలంటే రైతుని ప్రోత్సహించాలి. రైతులమీద హెచ్చుశిస్తు వేస్తే ఆహారపదార్థాల ఉత్పత్తి అధికం కాదు. ధరలు కూడ తక్కువగా వుండవు. హెచ్చుతాయి. హెచ్చాయి కాబట్టి కంట్రోలు, లెవీ- ఇదంతా ఒక విషస్ సర్కిల్ లా వుంటుంది. దీనిని ఛేదించాలంటే పన్నులు తగ్గించాలని మంత్రిగారిని కోరుతున్నాము. ఇప్పుడు నాకు ఒక ఉదంతం జ్ఞాపకం వస్తున్నది. చిత్తూరు జిల్లాబోర్డులో ఒకసారి 4 లక్షల రూపాయల లోటు వచ్చింది. అది భర్తీ చేయడానికి- మొత్తం రెండు లక్షల మేకలు అక్కడ వున్నట్లుగా అంచనాలు వేశారు. 4 లక్షల రూపాయలు కావాలంటే మేకకు 2 రూపాయల చొప్పున వసూలు చేయాలన్నారు. జనంలో పెద్ద ఆందోళనవచ్చి మానుకున్నారు. ఇక్కడ ఎంత పెద్ద ఆందోళన వచ్చినా మన ప్రభుత్వం మాత్రం మానుకోవట్లు లేదు. దానికి ఇది విభిన్నంగా వుందేమో ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను. రాజా తోడర్‌మల్ సర్వే ప్రారంభించినప్పటినుంచి యీ పాటివరకు ఎవరు పరిపాలించినా ఒకే ఒక పద్ధతి అనుసరిస్తున్నారు. సెటిల్‌మెంటు, రిసెటిల్మెంటు, అందులో రీ ఫిక్స్ చేసే పద్ధతి అనుసరిస్తున్నారు. ఇప్పుడున్న అడిషినల్ అసెస్‌మెంటు అక్టు ఆర్బిట్రరీగా వున్నది. ఒక ప్రిన్సిపుల్ మ త్రోసేసి కొత్త ప్రిన్సిపుల్ అడాప్ట్ చేస్తున్నారు. మాకు డబ్బు కావాలికాని

ల్మెంటు చేసారు. Prices increase అయినాయి. కాబట్టి పన్నులు హెచ్చించవలసి వస్తోంది అంటున్నారు. సరేనని ఒప్పుకుందాము. అట్లా అయితే మూడు సంవత్సరాల లోపుగానే సెటిల్మెంటు పూర్తి అయిన శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో శిస్తు ఎందుకు హెచ్చించారు? రెండు మూడు సంవత్సరాల క్రితం సెటిల్మెంటు చేసిన నాటికి ఈనాటికి ధరలలో ఏమి వ్యత్యాసం వచ్చిందని శిస్తులు హెచ్చించారు? ఈ రకంగా శిస్తు హెచ్చించినపుడు ఎమర్జెన్సీ వల్ల ఆందోళనను ఆపుకున్నా రైతులు హైకోర్టుకుపోయి రిట్ వేయవలసి వచ్చింది. రైతులు హైకోర్టుకుపోయి writ వేయడమంటే సామాన్యమైన విషయంకాదు. కోర్టు ఫీజు రు. 100 లు కట్టుకోవాలి. హైదరాబాదు వరకు రావడానికి వంద, రెండు వందలు కావాలి. పైగా వకీలుకు ఫీజు ఇచ్చుకోవాలి. ఇంత కష్టమైనప్పటికి శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలనుంచి రైతులు రిట్సువేసి stay orders తీసుకున్నారు. ప్రతి రైతు ప్రతి గ్రామంనుంచి అవకాశంవుంటే ఈ additional assessment అమలులోనికి రాకుండా హైకోర్టు ద్వారా సాధించి ఉండేవారు. రైతులకు అంత బాధగా ఉన్నది. Primafacie case లేనిదే హైకోర్టు stay ఇస్తుందా? ప్రభుత్వం మనకు న్యాయం చేయదు, ఎంత ఆందోళన చేసినా వినదు అనే నిరుత్సాహం రైతులలో రావడంవల్లనే కోర్టుకుపోవలసి వస్తోంది. కోర్టు రక్షణ ఇస్తే తప్ప రైతులకు రక్షణలేని స్థితి వచ్చిందంటే మీ పరిపాలన ఏ ధోరణిలో ఉన్నదో ప్రజలకు అర్థమై పోయిందన్న మాట. ఇంతకుముందు పెనాల్టీలను గురించి చెప్పి ఉన్నాము. పెనాల్టీల విషయం — ఇది ఎంత చక్కగా ఉందో చూడండి. ఆహారోత్పత్తిని ప్రోత్సహించాలనేది ప్రభుత్వ విధానం. దానిని నిరుత్సాహపరిచే విధానం పెనాల్టీల సందర్భంలో అనుసరిస్తున్నారు. చిత్తూరు జిల్లాలోనే కాకుండా ఇతర జమీందారీ ప్రాంతలలోను ఒక్క చెరువు standards ను fix up చేయలేదు. సెటిల్మెంటు చేసినపుడు శిస్తు హెచ్చించడమే కాకుండా తగ్గించటంకూడా ఉంటుంది. అలా అయితే ఏ జిల్లాలో చూచినా ప్రతి చెరువు సెటిల్మెంటు నాటికి ఈ నాటికి అంతా పూడిపోయింది. అక్కడ సెటిల్మెంటు చేస్తే శిస్తు హెచ్చించడానికి కాకుండా తగ్గించవలసిన అవసరం వస్తుంది. అలాంటి అవసరాన్ని గమనించకుండానే, సెటిల్మెంటు చేస్తేనే శిస్తు తగ్గించవలసిన అవసరం వస్తుందనే ఉద్దేశంతోనే సెటిల్మెంటు చేయకుండా ఉంటున్నారా అని అడుగుతున్నాను. కాదని మంత్రిగారు చెప్పగలరా? ఒక తాలూకాలో కాని రెండు తాలూకాలలో కాని సెటిల్మెంటు

అవసరం ఉండదు. ఎక్కువ వస్తే తీసుకోనండి తక్కువవస్తే రైతులకు రిమిషన్ ఇవ్వండి. ఈ విధంగా చేయాలని కోరుతూ ఈ అదనపు శిస్తును withdraw చేయాలని కోరుతున్నాను. దానిని U.P. లో withdraw చేశారని చెప్పారు. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు పత్రికలలో వచ్చింది — subject to correction చెబుతున్నాను—ఎమర్జెన్సీ కాబట్టి సరిహద్దు రాష్ట్రం కాబట్టి అక్కడ తీసివేసారు అని, ఒక ప్రక్క ఎమర్జెన్సీ కారణంగా తీసివేయడానికి వీలు లేదంటారు. మరొక ప్రక్క అక్కడ ఎమర్జెన్సీ కాబట్టి తీసివేసారు అంటారు. ఇదేమి contradiction ? దానికి ప్రజలు వ్యతిరేకంగా వున్నారు. Resistance వస్తుంది అన్నప్పుడు ప్రజాభిప్రాయం ప్రచారం చేయాలి. చిత్తూరు ఎన్నికల సందర్భంలో ఈ బిల్లువల్ల చిత్తూరు జిల్లాలో పన్నులు హెచ్చుకావని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ విధంగా బాధ్యతలో వున్నవారు ప్రజలను ప్రమలో పెట్టి ఓట్ల కోసం ప్రచారం చేయవచ్చునా ? ప్రజలకు నిజం చెప్పండి. లెక్కలు వేయడానికి సెక్రటేరియట్‌లో లేరా? వసూలుచేసిన తరువాత చూస్తే ప్రతి పన్నుల విషయములోను ఒక కోటి, రెండు కోట్లు వ్యత్యాసము వచ్చింది. పెద్ద పెద్ద పన్నులు వేసినప్పుడైనా సరియైన లెక్కలులేవు. 2 కోట్లు కావాలని ప్రజలకు చెబుతూ 5 కోట్లు తీసుకొంటున్నారు. ఇది మంచిదా, జనానికి చెప్పడానికి భయమా ? పనులు చేస్తున్నాము కాబట్టి డబ్బు కావాలని ఎందుకు చెప్పకూడదు ? అందువల్ల సరిగా estimate చేసే మెషీనరీని create చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు తెచ్చిన తీర్మానముపైకి బాగానే కన్పిస్తుంది. కొత్త పన్నులు వేసిన సందర్భములో గత సంవత్సరమే చాల దీర్ఘముగా చర్చలు జరిగినవి. రైతులపైన పన్నులు వేసి వారిని పీడించాలని కాదు. ఈనాడు దేశములో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తించుకోడానికి ఏమి చేయాలనే ఆలోచన చేసిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వము ఈ పన్నులను వేయవలసిన పరిస్థితి ఏర్పడినది. ఇదేమీ రహస్యముగా జరుగలేదు. మన శాసన సభలోనే బ్రహ్మాండమైన చర్చలు జరిగినవి. ఈనాడు ఈ తీర్మానాన్ని తీసుకొని వచ్చిపన్నులు లేకుండాచేయాలని చెబుతున్నామనే ప్రచారానికి తప్ప నిజముగా దీనిలో వున్న విషయము ఏమిటి అని అడుగుతున్నాను. లక్షపైన ఇంతకంటె హెచ్చు పన్నులు వేయకూడదని కాంగ్రెస్సు ప్రభుత్వాలు

ప్రభుత్వము పూనుకొన్నది. అటువంటివి ప్రతి జిల్లాలోను వున్నవి. ఎప్పటికప్పుడు మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాము. నూటికి 80 మంది రైతు ప్రతినిధులుగా వున్న ఈ సభలో రైతుల బాధ వారికి తెలియక కాదు. అపొజిషన్‌వారు ధనవంతులను విడిచిపెడుతున్నారని అంటున్నారు. వారిపైన ఎటువంటి పన్నులు వేయాలో సలహాలు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వము వెనుకకు తగ్గదు. మహారాజులను, జమీందారులను ఎగరకొట్టడానికి ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు వెనుకాడలేదు. ధనవంతులపైన అధిక పన్నులు వేయడానికి అవకాశము వున్నపుడు రైతుపైన ఎంతవరకు వీలయితే అంతవరకూ పన్నులు తగ్గించడానికి ఈ ప్రభుత్వము పూనుకొంటుందని అందరికి తెలుసు. రైతాంగము బకాయివున్న 20 కోట్లు పన్నులు వసూలుచేయక అధిక పన్నులు ఎందుకు వేస్తున్నారు అని గోపాలకృష్ణయ్యగారు అడిగారు. అధ్యక్షా, రైతుల పరిస్థితి ఎప్పటికప్పుడు గమనిస్తున్నాము. ఈ సంవత్సరము వరదలు వచ్చి, వర్షాలు లేక ఎన్నోచోట్ల పంటలు పోయినవి. అటువంటి పరిస్థితుల్లో అధిక పన్నులు వేయవద్దు రైతులనుంచి బకాయీలు వసూలు చేయండని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెబుతూవుంటే నాకు ఆశ్చర్యము వేసింది. రైతులపట్ల వారు పెద్ద ప్లీడర్సుమాదిరి ప్రతినిధుల మాదిరి మాట్లాడడము న్యాయముకాదు. ఈనాడు ప్రపంచ చరిత్ర చూస్తే కమ్యూనిస్టు రాజ్యాలలో రైతుకు ఎలాంటి సుఖములేదు. సంతోషమూ లేదు. బ్రతకడానికి తావుకూడ లేదని ఋజువయినది.

శ్రీ టి. నాగిరెడ్డి : ఎవరు చెప్పారు ?

శ్రీ యల్. లక్ష్మణదాసు : అది స్పష్టము. రష్యాలో చూస్తున్నాము. చైనాలో చూస్తున్నాము. రైతు ఇది నా ఆస్తి అని చెప్పుకొనే హక్కులేదు. ఇక స్వతంత్ర పార్టీ వారున్నారు. వారికి ప్రణాళికలు అక్కరలేదు. అభివృద్ధి అక్కరలేదు. మహారాజులు, చక్రవర్తులు అందరూ ఉండాలి ఒక ప్రక్క అటువంటి దృక్పథముతో వున్న కమ్యూనిస్టులు, రెండవ ప్రక్కన అభివృద్ధి కార్యక్రమాలు అక్కరలేదని చెప్పే స్వతంత్రులు వుండగా మధ్యన వున్న కాంగ్రెసుకు కొంచెము కష్టమైన పరిస్థితే అని మనవి చేస్తున్నాను. పార్టీలను దృష్టిలో పెట్టుకోకుండా ఏవిధముగా అయినాసరే భారత దేశపు రైతు తనపైన తాను ఆధారపడాలి, ఇతర దేశాలలో వున్న రైతుల మాదిరి పోయినా ఒక కారును maintain

ముందుకు వచ్చి ఈ ప్రభుత్వాలు ఆలస్యం చేస్తున్నాయి. [illegible] చేయకుండా వారు కోర్టుకు వెళ్ళటానికి అవకాశం కలుగచేస్తున్నారని చెప్పారు. కోర్టుకు వెళ్ళినంత మాత్రాన ఇబ్బంది న్యాయం సమకూరుతుందని కాదు. ప్రభుత్వం స్పష్టముగా చెప్పింది, ఎక్కడైనా అన్యాయాలు జరిగితే, ఈ యాక్టులో ఎక్కడయినా కష్టాలు వుంటే దానిని సరిదిద్దటానికి సంసిద్ధంగా వున్నామని ప్రకటన చేశారు. మన రైతుల యొక్క కష్ట సుఖాలను తెలుసుకోవటానికి మన రెవిన్యూ మంత్రిగారు జిల్లాలలో శాసనసభ్యులను సమావేశపరుస్తున్నారు, రైతులను పిలుస్తున్నారు. ఎటువంటి కష్టాలున్నా మార్చటానికి అవకాశాలు చెప్పండని కోరుతున్నారు అందుచేత నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇటువంటి తీర్మానాలు తీసుకురాకుండా దేశానికి అభివృద్ధికరమైన కార్యక్రమాలను తీసుకు వచ్చే తీర్మానాలను, ధనవంతులపై వదలకుండా అందరినీ సమానంగా చూసే విధంగా వుండే సూచనలు తెలియచేయండి అని. రైతులకు వారే రక్షణ కలుగ చేసేవారని, ఈ కాంగ్రెసు వారందరూ దుర్మార్గులు, వారికి పన్ను వేయటం తప్ప వేరే నీతి లేదని రాజగోపాలనాయుడుగారు అనటం తెలివితక్కువ అను కొంటాను. అయినప్పటికీ వారికి నేను హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. దుర్మార్గులు అని నేను అనలేదు. తెలివితక్కువ అనే మాట అన్ పార్లమెంటరీ కనుక వారు విత్ డ్రా చేసుకోవాలి.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : అన్ పార్లమెంటరీ అయితే విత్ డ్రా చేసుకొంటాను. కేవలం వారి కష్టాల గురించే మేము ఇక్కడ వున్నామని, మేమేదో చేస్తున్నామని కాదు. మంచి ఉద్దేశాలతో బడ్జెటు సమయంలో కాని, ఇతర సమయాల్లో కాని మనం చర్చించుకొన్నప్పుడు ఏ పన్నులు వేయాలి అనే....... (Interruption)

Shri Ramachandra Rao Deshpande: On a point of order, Sir. The Hon' ble Member just now says that if it is unparliamentary, he will withdraw it. So it would be better if the Chair gives a ruling whether it is unparliamentary and directs the Member to withdraw it.

parliamentary and my friend Mr. noLakshmana Doss has objection to withdraw it.

Mr. Speaker: His intention is not that...

శ్రీ పి. రాజగోపాలనాయుడు : నాకు నొప్పా కాదా అనేది వేరు విషయం I do not care for that. గాఈ విధంగా మీరు ఎలా చేస్తే పాలసి వస్తుందేమో.

Mr. Speaker: That is all right. He has withdrawn it. There is end of the matter. The motto that is written there "Satyameva Jayathe" is not only for the Congress Members, but for the other Members of the House. (Interruption)

Shri Pillalamarri Venkateswarlu: We do not know if it applies to the Congress Members...

Mr. Speaker: It is not only for the Congress Members, but for the members of the House also. Mr. Rajagopala Naidu was speaking as though it applies to the Congress Members... It applies to everybody ..

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : అటువంటి వర్డ్స్‌కు అవకాశం లేకుండా వుంటే బాగుంటుంది. చాలా సంతోషం. అందుచేత నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. ఖ్యంగా మరోసారి మిత్రులమును కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని. కొత్త పన్నులు ఎవరి మీద వేయాలో అపోజిషన్ పార్టీ వారు అమూల్యమైన సలహాలు ఇస్తే దేశానికి హౌస్‌కు ఉపయోగంగా వుంటుంది. అందువల్ల ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకొని కన్‌స్ట్రక్టివ్‌గా ఏదైనా మంచి కార్యక్రమాలలో సలహాలు ఇవ్వవలసిందని కోరుతున్నాను

శ్రీ వి. శ్రీకృష్ణ: అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వ పక్షం తరఫున మాట్లాడిన వారి ఉపన్యాసాలు వింటే ఒక సామెత గుర్తుకు వచ్చింది. పిచ్చి కుదిరింది, రోకలి లకు చుట్టు అన్నాడుట ఒకడు. ఈ సమావేశంలో ఒక గౌరవసభ్యుడు భూమి మీదకే గరిష్ఠ పరిమితి నిర్ణయించాలని కాకుండా ఇతరమైన ఆదాయాల మీద

system ను ప్రవేశ పెట్టాలంటే అవి అడిగితే దానికి భూములు ఎక్కడ వున్నవి; మేము గరిష్ఠ భూపరిమితిని పెట్టాముకదా పంపిణీ జరిగింది కదా అని సమాధానాలు చెబుతున్నారు కాని ఈ Treasury benches లో కూర్చున్న మంత్రులకు ఎంత మందికి ఈ గరిష్ఠ పరిమితికి మించిన భూమి లేదూ అని అడుగుతున్నాను. ఇప్పటికి వేలకొలదీ ఎకరాల భూమి యింకా కొంత మంది దగ్గర వున్నది. వారి దగ్గర ఎంత అదనంగా పన్ను వసూలు చేస్తున్నారు? పైగా పెద్ద పెద్ద కోటీశ్వర్లకు, నవాబులకు నష్ట పరిహారం క్రింద కోటి నలభై రెండు లక్షల రూపాయలు చెల్లిస్తున్నది. దానిని మానివేస్తే మనకు ఎంత భారం తగ్గుతుందో, ఆ విషయం కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ధనికులు తాము ఇస్తుంటే కూడా తాము చెల్లించవలసిన పన్నులు సరిగా చెల్లించ కుండా 12 కోట్ల రూపాయలు బకాయి పెట్టారు. అలాంటి వారి నుండి తీవ్ర చర్యలు తీసుకొని అయినా వెంటనే వసూలు చేయాలని ముఖ్య మంత్రిగారు కలెక్టర్ల సమావేశంలో చెప్పారు. వారు చెప్పినట్లు వసూలు చేస్తే పేదల మీద భారం వేయవలసిన పని వుండదు. కేంద్రంలో ఈనాడు effective incometax arrears Audit లెక్కలు ప్రకారం దాదాపు 12 కోట్ల రూపాయలు కోటీశ్వర్లు బకాయి పెట్టారు. అసలు మొత్తం arrears లెక్క లేసి చూస్తే 290 కోట్ల వరకు వుంటుంది. రైతాంగం మీద పలు రకాలైన పన్నులను విధించి నానా బాధలు పెడుతున్నారు. ఇలాంటి పెద్ద పెద్ద ఆదాయాలు వచ్చే వారి మీద ఆదాయం పన్ను విధించడంవల్లనూ బ్యాంకులను జాతీయం చేయుట వల్లనూ జమీందారులకు నవాబులకు, మహారాజులకు యిచ్చినటువంటి ప్రివీపర్సులు నష్ట పరిహారాలు మానివేసి నందువల్లనూ, ప్రభుత్వ రంగంలో జరుగుతున్న దుబారాను అరికట్టుట వల్లనూ ఎన్నో కోట్ల ఆదాయాన్ని రాబట్టవచ్చును. ఇక Prohibition ఒక ఫార్సు క్రింద తయారైంది, కాంగ్రెసు వారు సహితం దాదాపు 130 మంది సభ్యులు ఒకరు హాజరు పెట్టగా తప్పుకోలేక ప్రతిష్ట కొరకు ప్రాకులాడి రెండు గంటల వరకూ శీపికల్లు త్రాగండి ఆ తరువాత కల్లే త్రాగండి ఒక సూత్రాన్ని తీసుకు వచ్చి లంచగొండి తనాన్ని అధికం చేశారు. ప్రతిష్ట కొరకు ప్రాకులాడే కంటే దానిని ఎత్తివేసి వుంటే మన ఈ బడ్జెటు ఈ విధంగా వుండేదికాదు. కాబట్టి ప్రభుత్వం ఈ అన్ని విషయాలను సాకల్యంగా పరిశీలించ కోరుతున్నాను. గౌరవ సభ్యులు వాసుదేవరావుగారు మాట్లాడుతూ మాగాణి భూముల మీద పన్ను భారం 40 పంటల వరకూ పెరుగవచ్చు గాని మెట్ట మీద పెరుగదని అన్నారు.

పరిశీలన లేక చేసినట్టిదని భావిస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలను పరిశీలించమని తగు మార్పులు తీసుకరావాలని కోరుతున్నాను. ఇక మెట్ట మాగాణి ప్రాంతం 2 లక్షల ఎకరాలు వున్నది. ఇంతవరకూ 9 రూ॥ల 6 అణాలు నీటి తీరువ, మెట్ట శిస్తు కలసి మొత్తం 26 రూ॥లు చెల్లించగా యిక ముందు 38 రూ॥లు చెల్లించ వలసి వుంది. అనగా 12½రూ॥లు పెరిగింది. ఇక lift irrigation క్రింద 15 వేల ఎకరాలు భూమి వున్నది. దీనిని సాగు చేసేందుకు రైతులు ఎంతో శ్రమ పెట్టవలసి వున్నది. వీరికి ఈ పన్ను హెచ్చింపు చాలా భారంగా పరిణమిస్తుంది. ఇక మాకు 16 వేల 800 ఎకరాలు లంక భూములు వున్నవి. దానిలో యిప్పుడు 2,700 ఎకరాలు మునిగి పోయింది చట్టం ప్రకారం లంక మునిగిపోయినా రైతు నిరంతరమూ సెస్సు కడుతూ వుంటే తప్ప తేలినప్పుడు ఆలంక అతనికి దక్కదు. పంటలు పోతే remission యిస్తున్నారు. కనీసం ఆ విధంగానైనా మునిగిపోయిన లంక భూములకు పంట రాహితీ యివ్వాలి. లేనిచో రైతులకు తలకు మించిన భారం అవుతుంది. ఇంతవరకూ మా జిల్లాలో రెవిన్యూ వసూలు కోటి 30 లక్షల రూ॥లు అయితే అదనంగా యిప్పుడు 62 లక్షల రూ॥లు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా భారం పెంచుకుంటూ పోయినందువల్ల ఉప్పతిల్లుతున్న ప్రమాదాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పరిశీలించాలి.

ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో అతివృష్టి, అనావృష్టికి గురిఅయి వరదలు మురుగునీటివల్ల అనేక వేల ఎకరాలు దెబ్బతిన్నాయి. మిర్చి యీ సంవత్సరం చాలా దెబ్బతిని చిక్కులలో పడింది. ఇక ఉల్లి తోటలు వున్నాయి. ఒక గ్రామంలో (పెనుపాక గ్రామములో) 2 లక్షల రూపాయలు విలువగల ఉల్లి తోటలు నష్టపడినాయి. ఇదే సంవత్సరం ఆ వర్షాలు సకాలంలో రాక తొలకరి పంట దెబ్బతిన్న ప్రాంతాలు కూడా ఉన్నాయి. పొగాకును ఏ పరిస్థితులలో వేశారో ప్రభుత్వానికి తెలుసు. ఈ సమస్య చర్చలో కూడా వచ్చింది. ILTD డిపోలు ఎత్తివేసి కొనుగోలు మానివేసినందువల్ల మన జిల్లాలో ఎక్కువ భాగం అంటే సుమారు 30 వేలు లేక 40 వేలు ఎకరాలలో వేసిన పొగాకుకు మార్కెట్టు లేక రైతులు చాలా యిబ్బందులు పడవలసిన పరిస్థితి వచ్చింది. సరే యిక చెప్పనే చెప్పారు. ఎరువుల సంగతి, రేకుల సంగతి, సిమెంటు సంగతి చూస్తే ఏ పరిస్థితులు యిప్పుడు ఉన్నాయో డా. గా. వాసుదేవరావుగారు చెప్పారు. ముఖ్యంగా

మీరు వాటిని అమలుపరచడానికి సిద్ధపడితే వచ్చే బడ్జెటు సమావేశంలో యిటువంటి నిర్మాణాత్మక సూచనలు చేయడానికి సిద్ధంగా వున్నాం. ఇందాక నేగౌ॥ సభ్యులు చెప్పినట్టుగా అధికంగా వచ్చే ఆదాయాలమీద, ఆస్తులమీద ceiling పెట్టనక్కరలేదు. వారికి వచ్చే లాభాలమీద పన్నువేస్తే చాలా సంతోషం. ప్రభుత్వం అంత మాత్రం చేయగలిగితే సంతోషం. ఇప్పుడు జమీందార్లకు మీరు యిస్తున్న ఒక కోటి 42 లక్షల నష్ట పరిహారాన్ని తొలగించడానికి సిద్ధంకండి. దానిని అంగీకరించకుండా అటువంటి శాసనాన్ని తేకుండా బడ్జెటులో ఒకప్రక్క ఒక కోటి 42 లక్షల రూపాయలు జమీందార్లకు నష్టపరిహారం అన్న పద్దు క్రింద చూపి మరొక ప్రక్క ఆదాయాలమీద గరిష్ట పరిమితిపెట్టే non-official resolution తెచ్చారంటే ముఖ్యంగా గౌ॥ సభ్యులు లుకాలపు లక్ష్మణదాస్ గారు ప్రతిపక్షాన్ని గూర్చి చెప్పిన విషయాలు వారికి వర్తింప చేసుకుంటే మంచిది. ఇతరులను మేము ఆకర్షించడానికి ఎన్నో చేస్తున్నామని మేము చెప్పేవి ఆచరణ సాధ్యం కాదని చెప్పారు. వాస్తవంగా వారు పెట్టిన తీర్మానం ఆచరణ సాధ్యమని తెలిస్తే వారు గత సంవత్సరం యీ పన్నుల విషయంలో చెప్పిన "last straw on the camel's back" అన్న బిల్లును ఉపసంహరించాలి. జమీందార్లకు యిచ్చే నష్ట పరిహారాన్ని ఉపసంహరించాలి. మద్య నిషేధం ఏ విధంగా విఫలం అయి juice తయారయినదీ, ప్రభుత్వం ప్రతిష్టకూడా ఏ విధంగా వెనుగులాడుతున్నదీ మనకు తెలుసును. యీ మద్య నిషేధాన్ని రద్దు చేస్తే సంవత్సరానికి 15 కోట్ల రూపాయల ఆదాయం రాగల సదుపాయాలు ఉన్నాయి. బకాయిలు కట్టగలిగేటటువంటి. వారినుంచి రాబట్టాలి. కేంద్ర ప్రభుత్వాన్ని బేంకులు జాతీయం చేయాలనీ, అలా చేయకపోతే....

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : ఆ తీర్మానము ప్రజలను మోసపుచ్చుడానికి కాదు. అఖిల భారత కాంగ్రెసు తీర్మానానికి అనుకూలంగా Socialistic Pattern of society పెంపొందచేయాలని అనుకున్నప్పుడు కేవలం ఒక్క రైతుల యొక్క ఆస్తులమీదనే పరిమితి ఉండకూడదు. దేశంలోని అన్ని వర్గాల యొక్క ఆస్తులను పరిమితం చేయాలనే వుద్దేశ్యంతోనే ultimate గా కాంగ్రెసు సిద్ధాంతాలను మంజూరు చేశారు. యీనాడు కాకపోతే ఏనాటికైనా వాటిని అమలుపరచవలసిందే. దానికి మేము సిద్ధంగా ఉన్నాం. అంతేగాని యిది ప్రజలను మోసం చేయడానికి మాత్రం కాదని నేను మనవి చేస్తున్నాను.

లని అందుకు తగిన సూచనలను చేస్తామని ప్రభుత్వం దీనిని ఉపసంహరించక ప్రతిఘటనకు దారితీసే అవకాశం కల్పించరాదని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, దేశం దినదినాభివృద్ధి చెందుతున్న ఈనాడు, ప్రభుత్వం అన్ని రంగాలలో కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తగిన ఆర్థిక పరిస్థితి అవసరమని అందరికి తెలిసిన విషయమే. అటువంటి పరిస్థితులలో గ్రామీణ సభలలో మాట్లాడినట్లు మాట్లాడకూడదు అనిపిస్తున్నది. ఎవరి దగ్గర వారిమాట మాట్లాడితే బాగుంటుందనే అభిప్రాయము కూడా ఒక టున్నది. అధికసంఖ్యాకుల అభిప్రాయం ఎట్లు ఉంటుందో ఆ పద్ధతిపైన మాట్లాడితే అసలు పని జరగడం చాల సాధ్యం. అధిక పన్నుల విషయం గురించి, 0—4—0 ల పన్ను ఇచ్చే మనిషి కూడా అయ్యో అధిక పన్ను ఎట్లా భరించుకోవాలని బాధ పడి వచ్చేను. అయితే మొన్న జరిగిన మా ఎన్నికలలో ఒక విషయం నిరూపణ అయినది. అధిక పన్నులు కాంగ్రెస్ వేస్తున్నది, దానికి వోటు ఇచ్చి ఏమి కావాలి అనే అభిప్రాయం కొందరు ఇచ్చినారు. అయితే చిన్న రైతులు, హారిజనులు, కూలిపని చేసుకొనేవారు ఇదికూడా దేశాభ్యుదయానికి చాల మంచిదే, ఎక్కువ పన్నులు వేసినట్లయితే శిస్తులు కట్టలేక భిన్నంగా మనకు భూములు ఇస్తారు కాబట్టి అది కూడా మంచిదేనని చిన్నతరగతివారు అనుకున్నారు. కాబట్టి కాంగ్రెస్ కే vote యివ్వాలని అనుకొన్నారు. నా అనుభవం అది. వాస్తవంగా చూచిన ట్లయితే శిస్తులు అధికం అయినదానిపైన రైతులకు ఎంత ఎక్కువ అయినా, ఆఖరుకు 0—4—0 లు అయినా నిండు బండికి పేడబుట్ట అయినా బరువే అన్నట్లు వాళ్లు అవస్థలు పడతారు. దానిని ఎవరూ కాదనరు. ఎంత భారము అయినా అభ్యుదయము జరగని రోజులలో రైతులనుమాత్రమే పిల్చి పిప్పిచేసి వాళ్ల రక్తమంతా కొద్దిపాటి మనుష్యులు బుద్ధిబలముతో జీవించేక వారు ఉండిన కాలములో ఎంతో శ్రమపడి ఎన్నో పన్నులు చెల్లిస్తూ వచ్చినారు. ఇంతో అంతో రైతుకు అభ్యుదయకరమైన కార్యక్రమములు జరిగే ఈ రోజులలో ఒకవేళ భారం అయినా నొప్పి అయినా చెల్లించేదానికి వీలుంటుంది. ఈ సందర్భంలో అభ్యుదయ కార్యక్రమము జరగడంలో ఎలాంటి కొరత లేదు. అయితే ఈ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నవా, సరిగా వినియోగపడుతున్నవా అనేది అందరూ ఆలోచించవలసిన విషయం, ప్రభుత్వం ఖర్చుపెట్టే మొత్తములు సక్రమ మార్గాలలో వినియోగింపబడేటట్లు చూడమని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాము. ఈ విషయంలో అన్నిపార్టీలవారును సహకరించాలని గౌ. సభ్యులకు విన్నవిస్తున్నాను.

తున్నాను. sources ను గురించి లెక్కలు వేయడంలో ఏ రకమైన తప్పులు దొర్లాయో ఏమో తెలియదు కాని ఒక source క్రింద సుమారు 5 వేల ఎకరాలు పైన పడ్డట్టుగా లెక్కలవల్ల తేలుతున్నది. రెండవ రకమైనటువంటి కేటగిరికి ఒక్కసారిగా ఆ హెచ్చు శిస్తు పడేటటువంటి ప్రమాదం కలిగిందంటే 3 వ తరగతిలో ఉండే మెట్ట భూములకు కూడా 2 వ తరగతి భూములక్రింద పంట సరిగా పండకపోయినప్పటికి కూడా ఆ రకమైనటువంటి శిస్తు అక్కడ వసూలు చేయడమనేది జరిగింది. జిల్లా మొత్తము మీద చూచినప్పుడు ఎంత లెక్కలు అవుతుందో లెక్కలు చూస్తే రెట్టింపుకన్న ఎక్కువైనట్లు కనిపిస్తుంది. 20-30 లక్షలు వసూలయేది ఈనాడు 60—70 లక్షల రూపాయలవరకు ఉన్నది. పైగా ఎంత వసూలు చేసినప్పటికి కూడా ఆ జిల్లాలో నీటి వనరులు కనుపించవు. ఆ భూములు చక్కగా పండటానికి చేసిన చర్యలు చూసినప్పటికి చాల తక్కువగా ఉన్నవి. ఏవరేజ్ గా చూచినప్పుడు సంవత్సరానికి 2 లక్షలకన్న minor irrigation కు హెచ్చు ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతములలో కూడా శిస్తులు అధికమైనాయి. ఎన్నో ప్రాంతములలో నీటి ఆధారములు లేకుండా పంటలు పండకుండా ఉంటే అదే జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ప్రతి సంవత్సరం వరదలు వచ్చి పంటలు నాశనం అవుతున్నాయి. ఈ జిల్లాలో 1959 లో, 62 లో 63 లో కూడా వరదలు వచ్చినాయి. ఇలా ప్రతి సంవత్సరం వరదలు వస్తే అక్కడ ఉండేటటువంటి పంటలు నాశనం అయినప్పటికి కూడా లెక్కలలో రెమిషన్ ఇచ్చినామని చెబుతున్నా రైతుకు ఆ డబ్బు ముడుతున్నదా అంటే లేదని మీ ద్వారా [illegible] చేస్తున్నాను. రెమిషన్ ఇవ్వటానికి ముందే గ్రామాధికారులు వసూలుచేస్తున్నారు.

(Mr. Deputy Speaker in the Chair)

రెమిషన్ ఇచ్చినామని లెక్కలలో చెబుతున్నారు. లెక్కలలో [illegible] రైతుకు వెళ్లినట్లుగా ఎక్కడా జరగలేదు. ఎక్కడైనా [illegible] తాలూకా ఆఫీసులో 1/8 వంతు, గ్రామాధికార[illegible] ఈ రకంగా పంచుకోవడం జరిగింది. రెమిషన్ [illegible] పూర్తిగా కాజేయడం కూడా ఉన్నది. ఆరకంగా [illegible] కనిపిస్తున్నాయి: అసలు remission [illegible] చెప్తు[illegible] న్నారు. ఈవిషయం అనేకసార్లు ఈ [illegible] జరిగింది, కాని ఈ remission [illegible] చేసేటటువంటి

యలమంచిలి ప్రాంతాలలో సుమారు 15, 20 వేల ఎకరాలు ఈ వరదల ముంపు నుంచి రక్షించినవారు అవుతారు అని పదే పదే మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నప్పటికి, ఈనాటివరకు అసలు దానికి technical sanction విషయం అటు ఉంచి, దానికి detailed investigation కూడా జరగనటువంటి పరిస్థితి కనిపిస్తూనే ఉన్నది. ఈలాంటి పరిస్థితులలో ఈనాడు అదనంగా వేసినటువంటి పన్నుల విషయంలో, రైతులను మభ్యపెట్టడం లేదు, ఈ శాసనసభలోనే చర్చలు జరిగినాయి, ఈ శాసనసభలోనే ఇది pass అయిందని చెప్పడం కూడా జరిగింది. అయితే, రైతులను మభ్యపెట్టలేదు. గాని, ప్రజానీకాన్ని మభ్యపెట్టడం జరిగింది. ఈ బిల్లు వచ్చినప్పుడు, దానిని ప్రజాభిప్రాయానికి పంపించండి, ఆ తరువాత బిల్లు తీసుకురండని చెప్పడం జరిగింది. దానిని ఈ అసెంబ్లీనుంచే నిరాకరించడం జరిగింది. ఎందుకంటె, ప్రజలందరు దీనికి వ్యతిరేకంగా ఉన్నారని వారికి తెలుసు. తెలిసి నప్పటికి కూడా, పన్ను భారాన్ని వాళ్ళ నెత్తిమీద వేయడం జరిగింది. ఈ పన్ను తీసుకొనే సందర్భములో, ఒక వాదన చేశారు. అనేక రకాలైన అభ్యుదయ పనులు చేయాలికదా, వాటికంతా డబ్బు కావాలికదా, మరి దానికి ఇంకేమైనా మార్గాలు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నారు. దానికి శ్రీకృష్ణగారు సమాధానం చెప్పారు. [illegible] అంగీకరిస్తాము అన్నట్లయితే, మేము చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ పన్నులు ఎవరిమీద పడాలో, డబ్బు ఎక్కడనుంచి తీసుకు రావాలో మేము తప్పకుండా చెప్పుతాము అని చెప్పుతున్నాను. ఇవి తీసివేయం డని చెప్పడం తప్ప వేయండని చెప్పడానికి మాత్రం జంకుతున్నామని అటువైపు సభ్యులు అనుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : ఏవైనా సలహాలు ఉంటే చెప్పడం కూడా మంచిదే. వారి సలహాలు కూడా ఇస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker: Let it not be personal please.

శ్రీ పి. వి. రమణ : ఆమోదిస్తారా చెప్పండి లక్ష్మణదాసుగారు, నేను చెప్పుకొంటె అమలుజరిగేది కాదు ఇది. గవర్నమెంటునుంచి మీరు చెప్పండి, మేము అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆరకమైన ఆలోచన ప్రభుత్వంనుంచి వస్తే, చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. శ్రీకృష్ణగారు మాట్లాడుతూనె దానికి సమాధానం చెప్పారు. బడ్జెటు త్వరలో రాబోతుంది, గనుక, ఈ బడ్జెటులో

జరిగింది. ఇప్పటి కప్పుడే 2 సార్లు auctions జరిగినాయి. మొదటి auction లో వచ్చిన డబ్బు ఎంత విశాఖపట్టణం జిల్లాలో, రెండవసారి auction జరిపినప్పుడు, వచ్చిన డబ్బు ఎంతో లెక్కలు చూడండి. అక్కడ పాటకు వచ్చిన వారికి స్పష్టంగా ఆఫీసర్లు చెప్పడం జరిగింది. మీరు ఎంత అయితే పాడుతారో అంత మాకు లంచాలు ఇవ్వాలి అని నిఖచ్చిగా, open గా చెప్పడం జరిగింది. ఆవిధంగా లంచాలు తీసుకొని పాటలు తగ్గిస్తున్నారు. కాబట్టి దీనిని check చేయడానికి మార్గం ఏమిటి ? ఒకటిమాత్రం స్పష్టంగా కనిపిస్తున్నది. నీరా అమ్మడానికి రెండు గంటల వరకు time ఇచ్చి, ఆ తరువాత సాయంత్రం అమ్మవద్దు అంటె, త్రాగేవారు ఎవరు 2 గంటలలోపల త్రాగరు. త్రాగేవాళ్లందరు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు త్రాగుతారు. అప్పుడు అది కల్లుగా ఉంటుంది కాబట్టి, దానికి ఒక నిషేధము పెట్టితే, దాని ద్వారా ఆ officer కు ఒక మార్గం కలిగించి నట్లు అవుతుంది. ఇది ప్రభుత్వము ఆలోచించారో లేదో, లేక వారి దృష్టికి ఇది రాలేదేమో అర్థం కావడంలేదు. ఆ restriction ఉండడంచేత, రెండు గంటలు దాటిన తరువాత ఇది నీకు ఉండాలి కాబట్టి. నీవు ఎంతకు పాడతావో, అంత మాకు ఇవ్వాలని అడిగి తీసుకుంటున్నారు. అంతేగాక కేసులు ఏమీ పెట్టకపోతే, సక్రమంగా పనిచేయటంలేదు ఈ Department అని అనుకొంటారుకాబట్టి ఇన్ని కేసులు నీవు ఇవ్వాలని అడిగి కేసులు కూడా తీసుకుంటారు. ఈరకంగా ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశాలు ఉన్నటువంటి మార్గాలలోకూడా అది సక్రమంగా రాబట్టకుండా వదలిపెడుతూ, ఈనాడు అదనపు శిస్తు భారాన్ని తీసుకువచ్చి రైతాంగంమీద వేయడం జరుగుతున్నది. క్రిందటి తడవ కూడా Treasury Benches నుంచి సభ్యులుకూడా చాలామంది మాట్లాడారు. ఇప్పుడు శ్రీకృష్ణాగారు చెప్పారు. ఎవరెవరైతే ఆలాంటి అభిప్రాయాలు వెల్లడించారో వారు రేపు తమతమ నియోజకవర్గాలకు వెళ్ళితే ఏమిచేయమంటారు పన్నులు తప్పనిసరి అయింది. పన్నులకు మేముకూడా వ్యతిరేకమని చెప్పుతారు అక్కడ, కాని ఇక్కడ Treasury Benches లో అంటె వారు కొందరు, అక్కడ ఆవిధంగా మాట్లాడి ఇక్కడ ప్రభుత్వానికి support చేయవలసి వస్తుంది. కాబట్టి, ఇది papers లో పడితే ప్రమాదమని absent అయ్యే పరిస్థితికూడా కనిపిస్తున్నది. కాబట్టి వారుకూడా ఈ చట్టానికి వ్యతిరేకియైన [illegible] కనిపిస్తున్నదీ. ప్రజలు, రైతాంగం అంతా దీనిని వ్యతిరేకించడం [illegible] గా కన్పడుతున్నది, అయితే, ఈ emergency ని Defence [illegible]

గారి మంత్రివర్గంలో 10 ఎకరాల లోపువారికి పన్నుల భారం నుండి తప్పిస్తామన్నారు. కరాచి కాంగ్రెసులో పేద రైతాంగాన్ని వదిలిపెడతామన్నారు. టాక్సులు వేసేటప్పుడు graded taxation వేయాలని చెప్పాము. కనీసం 5, 10, యకరాలున్నవారిని విడిచిపెట్టాలని చెప్పాము. అంతకు పై వారికి taxation పెంచమని చెప్పాము. అట్లా పెంచడానికి practical గా కష్టమని చెబుతున్నారు. ఒక్క ఎకరం ఉన్నవారికి కూడ మినహాయించకుండ టాక్సులు వేస్తున్నారు. బీద రైతాంగం నూటికి 80 మంది ఉన్నారని కాంగ్రెసు మంత్రులే ఉపన్యాసాలు చెబుతారు. కాని తినడానికి కూడు, కట్టుకోడానికి బట్ట, ఉండడానికి ఇల్లు, విద్య, వైద్యం, లేనివారిమీద additional taxation వేస్తున్నారు. ఈవిధంగా నూటికి 80 మంది ఉంటున్న బీదవారిమీద additional taxation వేస్తే ఇది ఏవిధంగా సోషలిజం అవుతుంది. బీదవారి అభివృద్ధికి అవకాశాలు ఉండటం లేదు. అనంతపురం జిల్లాలో చూస్తే additional taxasion ఎందుకు వేస్తున్నారు? అక్కడ అభివృద్ధి జరిగిందా? పంట ఎక్కువైందా? భూమి ధర ఎక్కువైందనా? లేక కరువులు ఎక్కువైనవనా? నేను పిల్లవాడినిగా ఉన్నప్పుడు మూడు సంవత్సరాల కొకసారి కరువు వచ్చేది. ఇప్పుడు మూడు సంవత్సరాలు వరుసగా కరువు వస్తోంది [illegible] రోగాలు, తెగుళ్లు లేకుండె. వర్షము కురిస్తే పంటలు పండేవి. ఇప్పుడు అనేక రకాల రోగాలు ఎక్కువైనవి. రోగాలు పెరిగి పంటలు పోతుంటే additional taxation వేస్తున్నారా? అనంతపురం జిల్లాలో నూటికి 75 వంతులు ఎర్రనేల భూమి ఉన్నది. రెండుగాలు, నాలుగణాల తరంలో నూటికి 75 వంతులు అటువంటి భూములు ఉన్నవి. జయప్రకాష్‌నారాయణగారు అనంతపురం జిల్లా టూరుకు వచ్చినప్పుడు చూచి ఆ జిల్లా ప్రజలు ఎట్లా బ్రతుకుతున్నారు? ఏమి తిండి తింటున్నారు అని ఆశ్చర్యంతో వాపోయారు. అటువంటి జిల్లాలో శాశ్వత కరువు నివారణకు ప్రభుత్వం పథకాలు వేసిందా? 10 ఏళ్ళలో గాని, 20 ఏళ్ళలోగాని, 30 ఏళ్ళకుగాని కరువు పోగొట్టుతామని వేసిన పథకాలు సెంట్రల్ గవర్నమెంటులోగాని, రాష్ట్ర గవర్నమెంటులో గాని ఏమైనా ఉన్నవా? అటువంటి ప్రణాళికలు వేసినాము కాబట్టి taxation వేస్తున్నామంటున్నారా? ఎందుకు వేస్తున్నారు? అవి లేకుండా ప్లానింగ్ కోసం వేస్తున్నామంటే ఎలా న్యాయం అవుతుంది? ఏవిధంగా సోషలిజం తెచ్చినవారవుతారు అనేది ఆలోచించమని కోరుతున్నాను. అనంతపురం జిల్లా [illegible] జిల్లాలన్నింటికంటె వెనకబడ్డ జిల్లా, కర్నూలు జిల్లా. [illegible], [illegible], [illegible]

మేము తీసివేయము, ఈ ప్లానింగు అమలుజరపడానికి అవకాశాలు లేకుండ ఉన్నవి కాబట్టి, ఎవరు ఏడ్చినా, ఎవరు వద్దనినా, వేసి తీరుతాము, అనే పద్ధతికి వస్తే, దేశంలో ఉండే ఈ అరాచకానికి, పోరాటానికి దారితీసేదానికి ప్రభుత్వమే మద్దతు చేసినట్లవుతుందని, ప్రభుత్వందే బాధ్యత అవుతుందని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు వందనాలు చెబుతూ సెలవు తీసుకొంటున్నాను

1 30 P.M: The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 30th November, 1963.